ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే

## ప్రభుత్వ లక్ష్యం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

చర్లలో రూ 10.70 కోట్లతో 30 పడకల ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన



2


# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 2 మార్చి 2026 | సంపుటి: 22 | సంచిక: 155 | వెల: రూ.7 | పేజీలు: 12+8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## అమెరికా–ఇజ్రాయెల్ వైమానిక దాడిలో

# ఖమేనీ మృతి



### హతమార్చింది తామేనని ప్రకటించిన ట్రంప్

### ప్రతీకారంగా పలు దేశాలపై డ్రోన్లు, క్షిపణులతో దాడులు ప్రారంభించిన ఇరాన్

**హంతకులపై తీవ్ర ప్రతీకారం తీర్చుకుంటామన్న ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స**

**ఖమేనీ మరణవార్తతో ఇరాన్‌లో పలు నగరాల్లో వీధుల్లోకి వచ్చి సంబరాలు చేసుకున్న ప్రజలు**

**న్యూఢిల్లీ, (నినాదం):**

నాలుగున్నర దశాబ్దాల ఇరాన్ షియా పాలనలో అత్యంత కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశాన్ని 36 ఏళ్లుగా ఉక్కుపిడికిలితో ఏలిన సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ (86) శకం ముగిసింది. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన మెరుపుదాడిలో ఆయన హతమయ్యారు. ఈ వార్త పశ్చిమాసియాలో కార్చిచ్చులా వ్యాపించగా, ఇరాన్‌లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఒకవైపు ప్రభుత్వం ప్రతీకారంతో రగిలిపోతుంటే, మరోవైపు ప్రజలు వీధుల్లోకి వచ్చి సంబరాలు చేసుకుంటున్నారు. ఈ ఘటనతో యావత్ పశ్చిమాసియా యుద్ధ మేఘాల నీడలోకి జారుకుంది. ఖమేనీ మరణవార్తను ధ్రువీకరించిన వెంటనే, టెహ్రాన్, ఇస్ఫహాన్, షిరాజ్, కరాజ్ వంటి ప్రధాన నగరాల్లో అసాధారణ ...మిగతా 2లో

## రష్మికకు రేవంత్ అర్ధాంగి

# స్పెషల్ గిఫ్ట్



సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నటి రష్మిక

2

## తెలుగు వారందరూ

# అప్రమత్తంగా ఉండాలి

### గల్ఫ్‌లో ఉన్న తెలుగువారికి సీఎం సూచనలు

- భారత ఎంబసీల మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలి
- కేంద్రంతో సమన్వయం.. అవసరమైతే ప్రత్యేక చర్యలు
- తెలంగాణ ప్రజల భద్రతకే తొలి ప్రాధాన్యం: సీఎం

2

**హైదరాబాద్, మార్చి 1 (నినాదం):**
ఇరాన్ తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. యుద్ధం కొనసాగుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.



## పాకిస్థాన్‌కు

# ఇరాన్ సెగ

### కాల్పుల్లో 12 మంది మృతి

ఖమేనీ మరణంతో
పాకిస్థాన్‌లో భగ్గుమన్న నిరసనలు
కరాచీలోని అమెరికా కాన్సులేట్‌పై దాడి
పీఓకేలోని స్కర్దులో
ఐక్యరాజ్యసమితి కార్యాలయానికి నిప్పు

2

## ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా

# అయతొల్లా అరాఫీ

### పరిపాలన కోసం ముగ్గురు సభ్యులతో ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు

- గార్డియన్ కౌన్సిల్ సభ్యుడిగా అరాఫీకి ఉన్నత అనుభవం



# బదులు తీర్చుకుంటాం

### ఇరాన్ హెచ్చరిక

**అమెరికా- ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ చర్యను ఇరాన్ తీవ్రంగా పరిగణించింది. కచ్చితంగా బదులు తీర్చుకుంటామని హెచ్చరించింది. ఖమేనీ మృతికి సరైన సమాధానం చెప్పకుండా వదిలిపెట్టేది లేదని ఇరాన్ క్యాబినెట్ పేర్కొంది. ఖమేనీ మృతిపై ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ సంతాపం తెలిపింది. తమ సుప్రీం నేతను చంపిన వారికి కఠిన శిక్ష విధిస్తామని.. చరిత్రలో ఎన్నడూ చూడని భయంకరమైన దాడులు ఏ క్షణాల్లోనైనా జరగొచ్చని హెచ్చరించింది.**

## మహారాష్ట్రలో

# ఘోర విషాదం

ఫ్యాక్టరీలో భారీ పేలుడు....
17 మంది మృతి 18 మందికి గాయాలు

2





# కాంగ్రెస్‌కు కేటీఆర్ సవాల్

హైదరాబాద్‌లో ఒక్క ఇల్లు కట్టినట్లు నిరూపించినా..
రాజకీయ సన్యాసం తీసుకుంటా: కేటీఆర్

మూసీ బాధితులకు అండగా 'మూసీ దండియాత్ర'

2

# రాహుల్ తెలంగాణ పర్యటన

## రాజ్యసభ సభ్యుల ఎంపికపై చర్చ!

### వికారాబాద్‌లో జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతులకు హాజరవ్వనున్న రాహుల్

### తాజా రాజకీయపరిణామాలు, పార్టీబలోపేతంపై చర్చించే అవకాశం

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేడు తెలంగాణ రాష్ట్రానికి రానున్నారు. వికారాబాద్‌లో జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతులకు ఆయన హాజరవ్వనున్నారు. ఉదయం 9 గంటల 20 నిమిషాలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్న ఆయన అక్కడ నుంచి హెలికాప్టర్‌లో వికారాబాద్‌కు చేరుకుంటారు. ఉదయం 10.30 నుంచి నాలుగున్నర వరకు అక్కడి హరిత రిసార్ట్స్‌లోనే ఉంటారు.

**హైదరాబాద్, మార్చి 1 (నినాదం):**



ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతం తదితర అంశాలు సహా రాజ్యసభ సభ్యుల ఎంపికపై చర్చించనున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవల వనం వీడి జనంలోకి వచ్చిన మాజీ మావోయిస్టు అగ్రనేతలతో రాహుల్‌గాంధీ సమావేశం అయ్యే అవకాశం ఉంది. సాయంత్రం 5 గంటలకు తిరిగి ఢిల్లీ బయలుదేరనున్నారు. మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన జరిగే పీఏసీ సమావేశానికి రాహుల్ గాంధీ హాజరవ్వనున్నట్లుగా తెలుస్తోంది. రాహుల్‌గాంధీ పర్యటన నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. వికారాబాద్‌లో ...మిగతా 2లో

## జ్యుడీషియల్ అకాడమీకి

# సీజేఐ శంకుస్థాపన

### అమరావతి సమీపంలో రూ.165 కోట్ల వ్యయంతో భారీ నిర్మాణం

ఒకేసారి 120 మంది జడ్జిలకు శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు

ఆధునిక హంగులతో అకాడమీలో నాలుగు ప్రత్యేక బ్లాకులు

కార్యక్రమంలో పాల్గొన్న సీజేఐ సూర్యకాంత్, సీఎం చంద్రబాబు



2



## ఇరాన్‌పై దాడుల్ని

# భారత్ ఖండించాలి

ఎంఐఎం చీఫ్ అసద్దుదీన్ ఓవైసీ

2



## పశ్చిమ ఆసియాలో

# యుద్ధ మేఘాలు

**ఇండిగో 350 సర్వీసులు రద్దు**

అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ ఉద్రిక్తతలతో గగనతల మూసివేత

## తమిళనాడులో డీఎంకే

# అవినీతి పాలన

### కుటుంబ పాలనపై విశ్వాసాన్ని కోల్పోయిన ప్రజలు



- వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం: మోడీ
- తమిళనాడులో రూ 4 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం (మార్చి 1) రెండు దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పుదుచ్చేరిలో రూ. 2,700 కోట్లు, తమిళనాడులో రూ. 4,400 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. తమిళనాడులో కొత్తగా నిర్మించిన ఎనిమిది అమృత్ భారత్ రైల్వే స్టేషన్లు, మూడు కొత్త ఆల్ ఇండియా రేడియో ఎఫ్ ఎం రిలే ట్రాన్స్మిటర్లను కూడా ఆయన ప్రారంభించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ మధురైలో జరిగిన సభలో ప్రసంగించి డీఎంకే పార్టీ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు.

**- మధురై, (నినాదం)**

2



## అక్రమ చొరబాటుదారులకు

# మమత అండ

**కోల్‌కతా (నినాదం):**

వాస్తవానికి ఓటర్ జాబితా నుంచి తొలగించబడిన వారంతా చొరబాటుదారులే. వారు అసలైన పౌరులకు చెందాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలను, సంక్షేమ పథకాల ప్రయోజనాలను అక్రమంగా అనుభవిస్తున్నారు. పైగా వాళ్లు దేశభద్రతకు ముప్పుగా పరిణమించారు. మమతా బెనర్జీ అక్రమ చొరబాటుదారుల కోసం నకిలీ పత్రాలు సృష్టించి రక్షణ కల్పించారు. కేవలం చొరబాటుదారులను రాష్ట్రం నుంచి తరిమి వేయడమే కాకుండా, బంగాల్‌లోని అభివృద్ధిని పరుగులు పెట్టించే ఒక నిర్ణయాత్మక ప్రభుత్వాన్ని స్థాపించాల్సిన అవసరం ఉంది."

– నితిన్ నబీన్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు

2

## కోర్టు ఆదేశమున్న స్థలంపై

# దౌర్జన్యం




### రౌడీలతో బెదిరింపులు.. ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నా ఆక్రమించే యత్నం

### మీడియా ఎదుట బాధితుడి ఆవేదన.. పోలీసుల సాయం కోసం వినతి



**కీసర, మార్చి 1 (నినాదం):**
కీసర, నాగారం డివిజన్ పరిధిలో తన పేరిట చట్టబద్ధ పత్రాలు, కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉన్న స్థలంపై కొందరు దౌర్జన్యానికి పాల్పడుతూ రౌడీలతో బెదిరిస్తున్నారని వెంకట్ రామ్ రెడ్డి అనే వ్యక్తి మీడియా ముందు ఆరోపించారు.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, సర్వే నంబర్ 147లోని 650 గజాల స్థలాన్ని 2002లో కొనుగోలు చేసి, అప్పటి నుంచి నిరంతరం తన అధీనంలోనే ఉంచుకున్నానన్నారు. ఈ స్థలానికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్లు సహా అన్ని చట్టబద్ధ పత్రాలు తన వద్ద ఉన్నాయని, కోర్టు నుంచి తన తరపున ఇంజక్షన్ ఆర్డర్ కూడా పొందినట్లు తెలిపారు. గతంలో ఈ స్థలానికి సంబంధించి ఉన్న వివాదం కోర్టులో విచారణకు రాక పోవడంతో సంబంధిత కేసు కొట్టివేయబడిందన్నారు. 2022లో సదరు స్థలాన్ని వాషింగ్ సెంటర్ కోసం లీజుకు ఇచ్చిన సమయంలో సైతం ఇబ్బందులు సృష్టించడంతో కీసర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదు అయినట్లు పేర్కొన్నారు. ఇటీవల మహాశివరాత్రి రోజున రాత్రి సమయంలో తాను లేని వేళ కొందరు వ్యక్తులు అనధికారంగా ఫ్రీకాస్ట్ వాల్ నిర్మించడానికి ప్రయత్నించారని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం పెద్దిరెడ్డి భారతి, శృతి రెడ్డి, శ్వేతా రెడ్డి అనే వ్యక్తులు రౌడీలను తీసుకువచ్చి స్థలంలో బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఫిబ్రవరి 28న రాత్రి సదరు స్థలంలో ఉన్న వాచ్‌మేన్, అతని కుమారుడిని బెదిరించడంతో, వాచ్‌మన్‌గా పనిచేస్తున్న మహిళ భయంతో స్పృహ తప్పి పడిపోయిందని తెలిపారు. ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు వెంకట్ రామ్ రెడ్డి చెప్పారు. తన స్థలానికి సంబంధించిన అన్ని చట్టబద్ధ పత్రాలతో సహా కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ కూడా తన వద్ద ఉన్నాయని, అయినప్పటికీ నిరంతరం బెదిరింపులు ఎదుర్కొంటున్నానని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని బాధితుడు విజ్ఞప్తి చేశారు.





# తమిళనాడులో డీఎంకే అవినీతి పాలన

ఎన్డీయే తరపున 2026 మార్చి 1న మధురైలో బహిరంగ సభ జరిగింది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధురై వచ్చారు. తరువాత, ఆయన రూ.4,400 కోట్ల విలువైన సంక్షేమ సహాయాన్ని అందించారు. అనంతరం మురుగన్ మొదటి నివాసమైన తిరుపరంకుండ్రం సుబ్రమణ్య స్వామి ఆలయంలో దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, వెట్రివేల్, వెట్రివేల్, వెట్రివేల్ అంటూ తమిళంలో మాట్లాడుతూ ఉత్సాహం నింపారు. అమ్మ మీనాక్షి సుందరేశ్వరర్ అశీస్సులు అందరికీ ఉండాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు.

తిరుపరంకుండ్రం వెళ్ళినప్పుడు బాధగా ఉందని ప్రధాని మోదీ భావోద్వేగానికి లోనయ్యారు. "నేను తిరుపరంకుండ్రం మురుగన్ ఆలయంలో దర్శనం చేసుకున్నాను. అది దైవికం. తమిళనాడు ప్రజల కోసం, మొత్తం దేశం కోసం నేను దేవుడిని ప్రార్థించాను. దర్శనం చేసుకున్నప్పుడు నాకు చాలా బాధగా అనిపించింది. తిరుపరంకుండ్రం కొండపై దీపం వెలిగించి ఆత్మహత్య చేసుకున్న పూరణచంద్రన్ పట్ల నాకు జాలిగా ఉంది" అని ఆయన అన్నారు.

మరోవైపు తమిళనాడు డీఎంకే ప్రభుత్వంపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. మోసం చేయడంలో డీఎంకే మంత్రులు పోటీ పడుతున్నారన్నారు. తమిళనాడు ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వాన్ని తీసుకురావాలని నిర్ణయించుకున్నారని, రాష్ట్రంలో స్వచ్ఛమైన ప్రభుత్వాన్ని అందిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. "ఇటీవల, డీఎంకేలో ఒకరు నేను నాకు లేదా నా తండ్రికి భయపడనని అన్నారు. ప్రజాస్వామ్యంలో, ఎవరూ ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. అందుకే, వారు నన్ను విమర్శించడం లేదు. అంటే వారు నన్ను ప్రశంసిస్తున్నారని అర్థం. వారు నాకు తెలియకుండానే ప్రశంసా పత్రం ఇచ్చారు'' అని ఆయన అన్నారు.

డీఎంకే ప్రభుత్వం తమిళనాడును దోచుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మధురై ప్రజలు ఎంజీఆర్ వెంట నిలిచారు. అందుకే డీఎంకేకు మధురై నచ్చలేదు. 2021లో అధికారంలోకి వచ్చిన డీఎంకే అవినీతికి పాల్పడి, కుటుంబ పాలన నడిపి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ప్రధాని మోదీ విమర్శించారు. తమిళనాడులో తదుపరి ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నుంచి స్వాతంత్ర్యం పొందిన తొలి రాష్ట్రం తమిళనాడు. తమిళనాడు 60 సంవత్సరాలుగా కాంగ్రెస్‌ను రాష్ట్రానికి దూరంగా ఉంచిందని మండిపడ్డారు. అందుకే కాంగ్రెస్ ఆ దీవిపై మసి పూసి మోసాన్ని పరిష్కరించింది. ఆ సమయంలో డీఎంకే నోరు మూసుకుని మౌనంగా ఉండిపోయిందని ఆయన ధ్వజమెత్తారు.

## రాహుల్ తెలంగాణ పర్యటన

మొదటి పేజీ తరువాయి

ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన డీసీసీ అధ్యక్షులకు పదిరోజుల శిక్షణ కార్యక్రమం ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే. అనంతరం ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు పలు కీలక సూచనలు చేశారు. ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల హాజరై ప్రసంగించారు. ఈ సమావేశంలో నాయకత్వ నైపుణ్యాలు, ఎన్నికల వ్యూహాలు, మీడియా నిర్వహణ తదితర అంశాలపై శిక్షణను అందిస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ సమావేశానికి రానున్నారు.

గౌరవం, మర్యాద తప్పక పెరుగుతుంది : డీసీసీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రేవంత్ రెడ్డి పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ పైరవీల కోసం తిరిగితే ప్రజల్లో, పార్టీలో చులకన అవుతారని సూచించారు. అలాంటి వాటిని వదిలేసి ప్రజల తరపున పోరాడినట్లయితే గౌరవం, మర్యాద తప్పక పెరుగుతుందని అన్నారు. సొంత అజెండా వదిలేసి ప్రజా అజెండా, పార్టీ అజెండా కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమస్యలపై కొట్లాడితే స్వపక్షంతో పాటు విపక్షం కూడా గౌరవిస్తుందని చెప్పారు.

కార్యకర్తలకు అన్యాయం చేసిన వాళ్లం అవుతాం : హస్తం పార్టీలో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే సంస్కృతి, స్వేచ్ఛ ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి తమ పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసిన వాళ్లం అవుతామని పార్టీ నాయకులను ఉద్దేశించి రేవంత్ రెడ్డి అన్నారు.

## రష్మికకు సీఎం రేవంత్ రెడ్డి అర్ధాంగి స్పెషల్ గిఫ్ట్

**హైదరాబాద్, మార్చి 1 (నినాదం):**



కొత్త పెళ్లికూతురు రష్మిక మందన్న తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండతో ఏడడుగులు వేసిన రష్మిక, సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అక్కడ సీఎం కుటుంబ సభ్యులతో ఆమె కాసేపు ఆప్యాయంగా గడిపారు. ఈ విషయాన్ని రష్మిక స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తూ తన ఆనందాన్ని పంచుకున్నారు.

సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన అర్ధాంగి గీత, ఆయన కుమార్తె నైమిషలను కలవడం చాలా సంతోషంగా ఉందని రష్మిక పేర్కొన్నారు. వారితో గడిపిన సమయం, జరిపిన సంభాషణలు చాలా మధురంగా సాగాయని తెలిపారు. ఈ కలయికలో సీఎం అర్ధాంగి గీత, రష్మికకు ఒక ప్రత్యేక బహుమతిని అందజేశారు. ఆ గిఫ్ట్ పట్ల మురిసిపోయిన రష్మిక, ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

"గీత గారు ఇచ్చిన బహుమతి చాలా అందంగా ఉంది. దీన్ని నేను కచ్చితంగా ఏదైనా అత్యంత ప్రత్యేకమైన సందర్భంలో ధరిస్తాను" అని రష్మిక పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి కుటుంబంతో రష్మిక దిగిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విజయ్ దేవరకొండను పెళ్లాడిన తర్వాత రష్మిక సీఎం కుటుంబాన్ని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## తెలుగు వారందరూ అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

ఆయా దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటుందని అన్నారు. ఇరాన్ , ఇతర గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తున్నదని తెలిపారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను అప్రమత్తం చేశారు. ఆయా దేశాల్లో ఉన్న భారత ఎంబసీలు, కాన్సులేట్లోనూ సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడిలో ఖమేనీ మృతి

మొదటి పేజీ తరువాయి

దృశ్యాలు ఆవిష్కృతమయ్యాయి. ప్రభుత్వ ఆంక్షలను, ఇంటర్నెట్ షట్‌డౌన్‌ను సైతం లెక్కచేయకుండా వేలాది మంది ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చారు. కొందరు భవనాలపైకి ఎక్కి ఆనందంతో కేరింతలు కొట్టగా, మరికొందరు వీధుల్లో నృత్యాలు చేస్తూ, మిఠాయిలు పంచుకుంటూ తమ స్వేచ్ఛను ప్రకటించుకున్నారు. "నియంతృత్వ పాలన అంతమైంది" అంటూ నినాదాలు చేశారు. స్టార్‌లింక్ వంటి శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ఉపయోగించి కొందరు ఈ సంబరాల వీడియోలను ప్రపంచానికి చేరవేయడంతో అవి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఇటీవల ద్రవ్యోల్బణం, కఠినమైన సామాజిక నియమాలకు వ్యతిరేకంగా జరిగిన నిరసనలను ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేసిన నేపథ్యంలో, ప్రజాగ్రహం ఈ రూపంలో బయటపడిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ హత్యపై ఇరాన్ ప్రభుత్వం తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతోంది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (కమాండర్లు అత్యవసరంగా సమావేశమై "ఈ దుశ్చర్యకు కారణమైన హంతకులపై చరిత్రలో కనివినీ ఎరుగని రీతిలో ప్రతీకారం తీర్చుకుంటాం" అని భీకర ప్రతిజ్ఞ చేశారు. ఇరాన్ క్యాబినెట్ సైతం అమెరికా, ఇజ్రాయెల్‌కు తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించింది. "మా సుప్రీం లీడర్ నెత్తుటిబొట్టుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు" అని అధికారిక ప్రకటన విడుదల చేసింది.

మరోవైపు, ఈ దాడిని తామే నిర్వహించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. తన ట్రూత్ సోషల్ ఖాతాలో "ఇజ్రాయెల్‌తో కలిసి అత్యంత పకడ్బందీగా ఈ ఆపరేషన్ పూర్తిచేశాం. మా అత్యాధునిక నిఘా వలయం నుంచి ఖమేనీ తప్పించుకోలేకపోయారు" అని పేర్కొన్నారు.

ఈ ప్రకటన వెలువడిన వెంటనే ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్‌తో పాటు, అమెరికా సైనిక స్థావరాలున్న ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్‌లపై డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. దీంతో పశ్చిమాసియా గగనతలం యుద్ధ వాతావరణాన్ని తలపిస్తోంది. ఒమన్ మధ్యవర్తిత్వంతో జెనీవాలో జరిగిన చర్చలు విఫలమైన 48 గంటల్లోపే ఈ దాడి జరగడం గమనార్హం.

ఖమేనీ మరణంతో ఇరాన్ రాజకీయ భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. ఆయన స్థానంలో ఎవరు వస్తారనే దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అదే సమయంలో, ఈ పరిణామం పశ్చిమాసియాను నిలువునా భగ్గుమనే పెను ప్రమాదంలోకి నెట్టింది.

## పాకిస్థాన్‌కు ఇరాన్ సెగ

ఇరాన్‌పై అమెరికా మరియు ఇజ్రాయెల్ సంయుక్త దాడులు, అలాగే ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణ వార్తలతో పాకిస్తాన్ అట్టుడుకుతోంది. ఆదివారం కరాచీలోని అమెరికా కాన్సులేట్ వెలుపల జరిగిన నిరసనలు తీవ్ర హింసా రూపం దాల్చాయి. నిరసనకారులను అడ్డుకునే క్రమంలో అమెరికా మెరైన్ సెక్యూరిటీ సిబ్బంది జరిపిన కాల్పుల్లో కనీసం 12 మంది మరణించగా, 30 మందికి పైగా గాయపడ్డారు. ఇరాన్ నేత ఖమేనీ మరణానికి నిరసనగా షియా సంఘాలు కరాచీలోని దౌత్య ప్రాంతం వైపు భారీ ర్యాలీ నిర్వహించాయి. నిరసనకారులు వాషింగ్టన్ మరియు టెల్ అవీవ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బారికేడ్లను తోసుకుని అమెరికా కాన్సులేట్ లోపలికి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. పరిస్థితి అదుపు తప్పడంతో కాన్సులేట్ రక్షణలో ఉన్న అమెరికా మెరైన్లు కాల్పులు



జరిపినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. అయితే, ఈ మరణాల సంఖ్యను పాక్ ప్రభుత్వం లేదా అమెరికా అధికారులు ఇంకా అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది.

## ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అయతొల్లా అరాఫీ

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణంతో ఆ దేశం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన వారసుడిగా అయతొల్లా అలిరెజా అరాఫీని ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా ఆదివారం నియమించింది. టెహ్రాన్‌లోని నివాసంపై అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఖమేనీ మరణించినట్లు ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఇస్లామిక్ విప్లవ నేత ఖొమేనీ మరణం తర్వాత, 1989 నుంచి ఖమేనీ ఇరాన్ అత్యున్నత నాయకుడిగా కొనసాగుతూ వచ్చారు. ఖమేనీ మరణం తర్వాత దేశ పాలనా వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, జ్యుడీషియరీ చీఫ్ గులాంహొస్సేన్ మొహసెని ఎజెయి, గార్డియన్ కౌన్సిల్ జ్యూరిస్ట్ ఉంటారని 'ఐఆర్ఎన్ఏ' (ఐఆర్ఎన్ఏ) వార్తా సంస్థ తెలిపింది. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం, 88 మంది సభ్యులున్న అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్ తదుపరి పూర్తిస్థాయి సుప్రీం లీడర్‌ను ఎన్నుకునే వరకు ఈ కౌన్సిల్ బాధ్యతలు నిర్వహిస్తుంది. రష్యన్ మీడియా సంస్థ 'ఆర్టీ' (ఆర్టీ) కథనం ప్రకారం.. 1959లో ఇరాన్‌లోని మేబోద్‌లో జన్మించిన అయతొల్లా అరాఫీ, షియా మతగురువుగా, ఇస్లామిక్ న్యాయనిపుణుడిగా పేరు పొందారు. 2016 నుంచి ఇరాన్ ఇస్లామిక్ సెమినరీస్ మేనేజ్‌మెంట్ సెంటర్ హెడ్‌గా, ప్రఖ్యాత కోమ్ సెమినరీ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. దేశ చట్టాలను, ఎన్నికలను పర్యవేక్షించే శక్తివంతమైన గార్డియన్ కౌన్సిల్‌లో కూడా ఆయన సభ్యుడిగా ఉన్నారు. గతంలో 2008 నుంచి 2018 వరకు అల్-ముస్తఫా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గా కూడా అరాఫీ పనిచేశారు.

## మహారాష్ట్రలో ఘోర విషాదం

**నాగ్‌పూర్, మార్చి 1 (నినాదం):**

మహారాష్ట్రలో ఘోర విషాదం చోటుచేసుకుంది. నాగ్‌పూర్ జిల్లా లోని పేలుడు పదార్థాల తయారీ కర్మాగారంలో భారీ పేలుడు సంభవించి 17 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జిల్లాలోని కాటోల్ తహసీల్ పరిధిలోని రౌల్‌గావ్ గ్రామంలో ఉన్న ఎస్‌బీఎల్ ఎనర్జీ లిమిటెడ్ పేలుడు పదార్థాల తయారీ యూనిట్‌లో ఆదివారం తెల్లవారుజామున ఘటన జరిగింది. ఉదయం 7 నుంచి 7.15 గంటల మధ్య డిటోనేటర్ ప్యాకింగ్ యూనిట్‌లో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించినట్లు అధికారులు తెలిపారు. పేలుడు తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే, ఫ్యాక్టరీ భవనం పూర్తిగా ధ్వంసమై శిథిలాలు సుమారు 500 నుంచి 700 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడింది. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. పేలుడు తర్వాత అక్కడ భారీ అగ్ని ప్రమాదం కూడా చెలరేగింది. మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది సుమారు నాలుగు గంటల పాటు తీవ్రంగా శ్రమించారు. అనంతరం మంటలను అదుపులోకి తెచ్చి సహాయక చర్యలను వేగవంతం చేశారు. పోలీసుల ప్రకారం, ఘటనాస్థలంలో పనిచేస్తున్న కార్మికుల్లో 17 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళా కార్మికులే ఉన్నట్లు తెలుస్తోంది. మరో 18 మంది తీవ్ర గాయాలతో బయటపడ్డారు. గాయపడిన వారిని తక్షణమే నాగ్‌పూర్ నగరంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ హర్ష్ పొద్దార్ సహా ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

సహాయక చర్యలకు ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి శిథిలాల మధ్య చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు చర్యలు చేపట్టాయి. అదేవిధంగా పేలుడు పదార్థాల భద్రతను పర్యవేక్షించే సంబంధిత విభాగాల బృందాలు కూడా ఘటనాస్థలానికి చేరుకున్నాయి. ఆ ఫ్యాక్టరీలో గనుల పరిశ్రమలు, మౌలిక వసతుల ప్రాజెక్టుల కోసం అవసరమైన పారిశ్రామిక పేలుళ్లు, డిటోనేటర్లు, అనుబంధ ఉత్పత్తులు తయారు చేస్తారు. డిటోనేటర్ ప్యాకింగ్ యూనిట్‌లో ఏదైనా సాంకేతిక లోపం లేదా నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. అయితే అసలు కారణం ఏమిటన్నది దర్యాప్తు అనంతరం స్పష్టమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మృతులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించింది. అలాగే ప్రమాదానికి గల కారణాలపై సవివర విచారణకు ఆదేశాలు జారీ చేసింది. ఘటన అనంతరం ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాన్ని పూర్తిగా సీల్ చేశారు. అనుమతి లేకుండా ఎవ్వరినీ అక్కడికి వెళ్లనివ్వడం లేదు. అయితే ఘటనపై సీఎం దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. పేలుడు సంఘటన చాలా దురదృష్టకరమని తెలిపారు. "నేను స్థానిక పరిపాలనతో నిరంతరం సంప్రదిస్తున్నాను. జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా ఘటనా స్థలంలో ఉన్నాయి. 'PESO', 'DISH' బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఇప్పటివరకు 17 మంది మరణించారు. 18 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే నాగ్‌పూర్‌కు తరలించారు. వారు త్వరగా కోలుకోవాలని నేను దేవుడిని ప్రార్థిస్తున్నాను. ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించాం" అని తెలిపారు.

## పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు

**న్యూఢిల్లీ, (నినాదం):**



పశ్చిమ ఆసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు అంతర్జాతీయ విమానయాన రంగాన్ని కుదిపేస్తున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పెరుగుతున్న సైనిక ఘర్షణల కారణంగా పశ్చిమ ఆసియా గగనతలాన్ని మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా విమాన రాకపోకలు స్తంభించాయి. ఆదివారం నాటికి భద్రతా కారణాల దృష్ట్యా సుమారు 700కు పైగా విమాన సర్వీసులు రద్దయినట్లు విమానయాన వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరికొన్ని విమానాలను సురక్షిత ప్రాంతాల మీదుగా దారి మళ్లించారు.

అంతర్జాతీయ విమానయానానికి కీలకమైన పశ్చిమ ఆసియా గగనతలంపై ఆంక్షలు విధించడంతో ఆసియా, యూరప్, ఉత్తర అమెరికా మధ్య నడిచే విమానాలపై తీవ్ర ప్రభావం పడింది. దుబాయ్, అబుదాబి, దోహా వంటి ప్రధాన గల్ఫ్ హబ్‌లలో విమాన సర్వీసుల షెడ్యూళ్లు తారుమారయ్యాయి. ఇరాన్, ఇజ్రాయెల్ గగనతలంపై ఆంక్షలు ఉండటంతో విమానయాన సంస్థలు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నాయి.

ముఖ్యంగా గల్ఫ్ దేశాల మీదుగా రాకపోకలు సాగించే భారతీయ విమానయాన సంస్థలపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. ప్రముఖ సంస్థ ఇండిగో రానున్న మూడు రోజుల వ్యవధిలో ఏకంగా 350కి పైగా విమానాలను రద్దు చేసింది. మార్చి 1న 166, మార్చి 2న 162, మార్చి 3న 43 విమానాలను రద్దు చేసినట్లు సమాచారం. ఇది ఆ సంస్థ సాధారణ ఆపరేషన్లలో సుమారు 7 నుంచి 8 శాతంగా ఉంది. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ కూడా భద్రతా సూచనల మేరకు పలు సర్వీసులను రద్దు లేదా దారి మళ్లించాయి.

ప్రపంచవ్యాప్తంగా ఎమిరేట్స్, లుఫ్తాన్సా వంటి దిగ్గజ సంస్థలు కూడా తమ షెడ్యూళ్లను మార్చుకున్నాయి. యుద్ధ ప్రభావిత ప్రాంతాలను తప్పించి, సుదీర్ఘమైన రూట్లలో విమానాలను నడుపుతుండటంతో ప్రయాణ సమయంతో పాటు ఇంధన వినియోగం భారీగా పెరిగింది. ఇది ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విమానయాన రంగానికి అదనపు భారంగా మారింది. పరిస్థితి సద్దుమణిగితే తప్ప విమాన సర్వీసులు సాధారణ స్థితికి వచ్చే అవకాశం లేదని నిపుణులు అంటున్నారు.

## జ్యుడీషియల్ అకాడమీకి సీజేఐ శంకుస్థాపన

ఆంధ్రప్రదేశ్ న్యాయ వ్యవస్థ చరిత్రలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ చేతుల మీదుగా ఆదివారం అమరావతి సమీపంలోని పిచ్చుకలపాలెం వద్ద ఏపీ జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన జరిగింది. రాష్ట్రంలో న్యాయమూర్తులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన శిక్షణ అందించే లక్ష్యంతో, సుమారు రూ.165 కోట్ల భారీ వ్యయంతో ఈ అకాడమీని నిర్మిస్తున్నారు. మొత్తం 4.83 ఎకరాల విస్తీర్ణంలో, 2.05 లక్షల చదరపు అడుగుల నిర్మాణ వైశాల్యంతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నారు. అమరావతిలోని ఏపీ హైకోర్టుకు కేవలం 5.7 కిలోమీటర్ల దూరంలో, 50 మీటర్ల వెడల్పు కలిగిన రహదారి పక్కన ఈ అకాడమీని ఏర్పాటు చేస్తుండటంతో దీనికి అద్భుతమైన కనెక్టివిటీ ఉండనుంది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఒకేసారి 120 మంది ట్రైనీ జడ్జిలకు శిక్షణ ఇచ్చే సామర్థ్యంతో దీనిని తీర్చిదిద్దుతున్నారు. ఈ అకాడమీలో నిర్మించనున్న వివిధ బ్లాక్‌లు, వాటిలో కల్పించనున్న సౌకర్యాల వివరాలు ఇలా ఉన్నాయి: బ్లాక్ A (అడ్మినిస్ట్రేటివ్ & అకాడమిక్): ఇది జి+3 అంతస్తులతో ఉంటుంది. ఇందులో 500 మంది కూర్చునే సామర్థ్యం గల ఆడిటోరియం, 120 సీట్ల సెమినార్ హాల్, 70 సీట్ల సామర్థ్యంతో రెండు క్లాస్‌రూమ్‌లు, మూట్ కోర్ట్ హాల్, 60 సీట్ల ఫోరెన్సిక్ ల్యాబ్, 50 సీట్ల కంప్యూటర్ ల్యాబ్, 48 సీట్ల లైబ్రరీ, రీడింగ్ రూమ్, డైరెక్టర్ కార్యాలయాలు, జడ్జెస్ లాంజ్, ఫ్యాకల్టీ రూమ్‌లు, హెల్త్ యూనిట్ వంటి సౌకర్యాలు ఉంటాయి.

బ్లాక్ B (రెసిడెన్షియల్ & ఎమెనిటీస్): ఇది కూడా జి+3 అంతస్తులతో ఉంటుంది. ఇందులో 108 సీట్ల సాధారణ డైనింగ్ హాల్, 10 సీట్ల వీఐపీ డైనింగ్, పూర్తి స్థాయి వంటగది, జిమ్, బ్యాడ్మింటన్, స్క్వాష్ కోర్టులు, టేబుల్ టెన్నిస్ హాల్, యోగా మరియు మెడిటేషన్ కోసం మల్టీపర్పస్ హాల్‌ను ఏర్పాటు చేయనున్నారు.

బ్లాక్ B2 (హాస్టల్ సౌకర్యం): ఇది జి+8 అంతస్తుల ఎత్తైన భవనం. జ్యుడీషియల్ అధికారులు, ట్రైనీల వసతి కోసం దీనిని కేటాయించారు. ఒక్కో అంతస్తులో 98 సీట్ల యూనిట్, సూట్ రూమ్‌లు, లాంజ్‌లు, ప్యాంట్రీలు ఉంటాయి.

బ్లాక్ B3 (సిబ్బంది వసతి & ఇతరాలు): ఇది జి+1 భవనం. ఇందులో స్విమ్మింగ్ పూల్, సిబ్బంది క్వార్టర్స్, పార్కింగ్ సదుపాయం ఉంటుంది.



## కాంగ్రెస్‌కు కేటీఆర్ సవాల్

**హైదరాబాద్, మార్చి 1 (నినాదం):**

హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఒక్క ఇల్లు కట్టినట్లు నిరూపించినా.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సవాల్ విసిరారు. తెలంగాణలో నడుస్తోంది ప్రజా పాలన కాదని, బుల్డోజర్ పాలన అని ఆరోపించారు. మూసీ బాధితులకు అండగా కేకే నగర్ ఫేజ్ 2 నుంచి మధుపార్క్ రిడ్జ్ వరకు మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి తదితర నేతలతో కలిసి కేటీఆర్ 'మూసీ దండియాత్ర' నిర్వహించారు. కాంగ్రెస్ అంటే.. మోసం అని తెలిసే నగర ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రూ.3,866 కోట్లతో ఎస్టీపీలు నిర్మించడమే కాకుండా, ఒక్క ఇల్లు పడగొట్టకుండా ఉప్పల్ ప్రాంతంలో 5 కి.మీ మేర మూసీ సుందరీకరణ చేసిట్లు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాత్రం రెండు, మూడు ఇళ్లు ఉండొచ్చుగానీ, పేదవాడికి ఒక ఇల్లు ఉంటే కంటగింపు ఎందుకని మండిపడ్డారు. రూ.16వేల కోట్లతో డీపీఆర్ పూర్తయ్యే పనికి.. రూ.లక్షన్నర కోట్లు ఎందుకని ప్రశ్నించారు. కమీషన్లకు ఎగబడి ప్రభుత్వానికి విలువ లేకుండా చేశారని దుయ్యబట్టారు. మధుపార్క్ రిడ్జ్ మాత్రమే కాకుండా మూసీ పొడవునా 55 కిలోమీటర్ల మేర లక్షాయాభై వేల కుటుంబాలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కోసం ఎంతవరకైనా కొట్లాడతామని అన్నారు.

## ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఏజెన్సీ ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం (నినాదం)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో నిర్మించే 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్‌తో కలిసి మంత్రి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 10 కోట్ల 70 లక్షల రూపాయల స్టేట్ గవర్నమెంట్ ఫండ్ నిధులతో ఈ అత్యాధునిక ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా చర్ల ఆసుపత్రిలో అంకితభావంతో పనిచేస్తున్న వైద్యులను, సిబ్బందిని మంత్రి పొంగులేటి ప్రత్యేకంగా అభినందించారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వారు అందిస్తున్న నిస్వార్థ సేవలను కొనియాడుతూ వారికి ప్రభుత్వం తరపున ప్రశంసా పత్రాలు అందజేశారు. అక్కడ జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ, చర్ల పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు. వైద్యులు, సిబ్బంది చేస్తున్న కృషి గర్వించదగినదని కొనియాడారు. ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. సభలో కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేసిందని తెలిపారు. భవన నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులు మాట్లాడుతూ, ఈ ఆసుపత్రి భవనం అందుబాటులోకి వస్తే మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు స్థానికంగానే లభిస్తాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆరోగ్య పరంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ నూతన భవనం అందుబాటులోకి వస్తే స్థానిక గిరిజనులకు, గిరిజనేతర పేద ప్రజలకు పెద్ద ఊరట లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఓ రవిబాబు, చర్ల సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, పలు ప్రభుత్వశాఖల జిల్లా స్థాయి అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై దాడుల్ని భారత్ ఖండించాలి

**హైదరాబాద్, మార్చి 1 (నినాదం):**

మధ్య ప్రాచ్య దేశాలపై అమెరికా-ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్ని భారత్ ఖండించాలని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులపై ఓవైసీ స్పందించారు. 'ఇరాన్‌పై దాడులను మేం ఖండిస్తున్నాం. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్య చట్టవిరుద్ధం, అనైతికం. ఆయన షియా సమాజానికి గొప్ప నాయకుడు' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇరాన్‌పై దాడుల్ని తక్షణమే ముగియాలని,ఈ విషయంలో భారత ప్రభుత్వం తన పాత్ర పోషించాలని కోరారు. ఈ దాడులు ఇలాగే కొనసాగితే గల్ఫ్ ప్రాంతంలో తీవ్ర అస్థిరత నెలకొనే అవకాశం ఉంది. దాడుల్ని కేంద్రం ఖండించాలి. అంతర్జాతీయ స్థాయిలో దేశం శాంతి ప్రయత్నాలకు ముందడుగు వేయాలి. గల్ఫ్ దేశాల్లో దాదాపు కోటి (10 మిలియన్) మంది భారతీయులు ఉద్యోగాలు చేస్తున్నారు. యుద్ధం కొనసాగితే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ యుద్ధం కొనసాగితే గల్ఫ్ ప్రాంతంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో కల్లోలం తప్పదు. భారతీయులు అక్కడ చిక్కుకుపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## అక్రమ చొరబాటుదారులకు మమత అండ

అవినీతిలో కూరుకుపోయిన మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వ దుష్పరిపాలన నుంచి బంగాల్‌ను విముక్తి చేయాల్సిన అవసరం ఉందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. బంగాల్ ప్రజలు ప్రస్తుతం రాష్ట్రంలో పెను మార్పు కోసం తహతహలాడుతున్నారని, నిజమైన 'పరిబోర్తన్' (మార్పు) కోసం ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఆదివారం కూచ్ బెహార్‌లో పార్టీ చేపట్టిన 'పరిబోర్తన్ యాత్ర' ప్రారంభించిన ఆయన, మమతా బెనర్జీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ఎస్ఐఆర్ చేపట్టి ఓటర్ల జాబితాలోని అక్రమ చొరబాటుదారులను తొలగించే ప్రయత్నం ఎలక్షన్ కమిషన్ చేస్తే, దానిని మమతా బెనర్జీ అడ్డుకునే ప్రయత్నం చేశారని నితిన్ నబీన్ ఆరోపించారు. "మమతా బెనర్జీ తన పార్టీ ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవడం కోసం, ఓటర్ల జాబితాలోని చొరబాటుదారులకు రక్షించేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లారు" అని విమర్శించారు. అయితే ఈసీ మాత్రం బంగాల్ యువత ఉద్యోగులను కొల్లగొడుతున్న సుమారు 50 లక్షల మందికిపైగా అక్రమ చొరబాటుదారుల పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించామని, రాష్ట్రంలో అక్రమ వలసదారుల కాలం చెల్లిందని అన్నారు. ఎస్ఐఆర్ తర్వాత బంగాల్ ఓటర్ జాబితా నుంచి 63.66 లక్షల పేర్లను తొలగించినట్లు ఈసీ ఇంతకు ముందే ప్రకటించిన నేపథ్యంలో ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



## అనర్హుల చేతుల నుంచి సర్కారు భూములు స్వాధీనం చేసుకోండి





**పదేళ్ల బీఆర్ఎస్ పాలన లో సర్కారు భూములు కబ్జా ..**

**సర్కార్ భూములు స్వాధీనం చేసుకొని పేదలకు పంపిణీ చేస్తాం..**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మారం: మార్చ్ 1 (నినాదం):** పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అనర్హులైన కొందరు ప్రభుత్వ భూములను కబ్జా చేశారని కబ్జా చేసిన వారు అంతటివారైనా వారి నుండి స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.నంది మేడారం గ్రామంలో ఇంటింటికి సోలార్ పథకం పై జరిగిన అవగాహన కార్యక్రమానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండలంలోని నర్సింగాపూర్, ఖిలావనపర్తి , ధర్మారం గ్రామంలో కొందరు భూములను అక్రమంగా ఆక్రమించుకున్నారని మంత్రి లక్ష్మణ్ అన్నారు. రెవెన్యూ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి పట్టాలు రద్దు చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ భూములను అర్హులైన పేదలకు అందజేస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న సోలార్ పథకాన్ని నంది మేడారం గ్రామస్తులు 100 శాతం ఉపయోగించుకోవాలని మంత్రి కోరారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క చొరవతో మేడారం గ్రామం 100శాతం సోలార్ గ్రామంలో ఎంపిక అయిందని మంత్రి వివరించారు.గ్రామంలో తొలి విడతలో గృహ అవసరాలకు 1486 విద్యుత్ కనెక్షన్లు కు రెండు కిలో వాట్స్ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రెండవ విడతలో 628 కరెంట్ వ్యవసాయ పెంపు సెట్లకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. మేడారం గ్రామాన్ని 100 శాతం సోలార్ వినియోగం గ్రామంగా మార్చడానికి ప్రభుత్వం రూ. 51 కోట్లు విడుదల చేసిందని మంత్రి తెలిపారు. గ్రామంలో విద్యుత్తు లైన్ల మార్పిడి కోసం రూ. 36 లక్షలు కేటాయించడం మంత్రి వివరించారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా బోర్ బావులు తవ్వించామని 80 మందికి మేడారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ సర్పంచ్ వేర్ పోల్, పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు వార్డు సభ్యులు తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో సుమలత ఇంజనీరింగ్ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనకు
# కట్టుబడి ముందుకు సాగుదాం

**ఇసంపల్లి కృష్ణ**




**అశ్వాపురం, మార్చి 1 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ఎస్సీ కాలనీలో ఆదివారం మాదిగల అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా నాయకుడు ఇసంపల్లి కృష్ణ మాదిగ మాట్లాడుతూ, మూడు దశాబ్దాల ఎంఆర్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక పోరాటాల్లో మాదిగ అమరవీరులు వీరోచిత పాత్ర పోషించారని పేర్కొన్నారు. జాతి లక్ష్య సాధన కోసం తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసిన అమరులకు సామాజిక ఉద్యమ జోహార్లు, కన్నీటి నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు."త్యాగాలు లేకుండా ఏ పోరాటం గమ్యాన్ని చేరదుడ పోరాటాలు లేకుండా విజయం దరి చేరదు" అని ఆయన అన్నారు. జాతిపై చీకట్లు కమ్ముకున్న వేళ "దండోరా" అనే ఉద్యమ జ్వాల మాదిగ వాడల్లో అగ్గి రగిలించిందని, ఆ ఉద్యమమే తరతరాలుగా సమాజంలో చైతన్యాన్ని నింపిందని పేర్కొన్నారు. ఆ వెలుగును సాధించే పోరాట బాటలో అనేక మంది యువకులు ప్రాణాలు అర్పించారని స్మరించారు.నాడు అమరుల సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని చేసిన ప్రమాణాన్ని నేడు నెరవేర్చామని, వర్గీకరణ ఫలితాలు మాదిగ సమాజానికి అందుతున్న ఈ వేళ అమరుల త్యాగాలను మరువరాదని ఆయన అన్నారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చుంచు రామమూర్తి, గద్దల రామకృష్ణ, మిరియాల బాలకృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## భూనిర్వాసిత గ్రామాల
# అభివృద్ధికి యాజమాన్యం శ్రద్ధ



**యైటింక్లయిన్ కాలనీ, మార్చి 01, (నినాదం):** సింగరేణి భూనివాసిత గ్రామాలు, పరిసర, ప్రభావిత గ్రామాల అభివృద్ధికి యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని రామగుండం రీజియన్-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు. ఆదివారం సంబంధిత అధికారులతో కలిసి లద్నాపూర్ ఆర్అండ్ఆర్ కాలనీలో జీయం పర్యటించారు. డివిజన్ పరిధిలోని ఓసీపీ-2 విస్తరణలో భాగంగా సింగరేణి సంస్థ లద్నాపూర్ గ్రామాన్ని సేకరించి పన్నూరు, రత్నాపూర్ గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి గ్రామస్తులతో సమావేశమయ్యారు. సింగరేణి భూనిర్వాసిత గ్రామం లద్నాపూర్ కు కేటాయించిన ఆర్అండ్ఆర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. సింగరేణి ప్రభావిత, పరిసర గ్రామాల, భూనిర్వాసిత, ఆర్ అండ్ఆర్ కాలనీల అభివృద్ధి సమస్యల పరిష్కారం, సౌకర్యాల కల్పన, మౌలిక వసతుల ఏర్పాటుకు యాజమాన్యం కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా కాలనీలోని డ్రైనేజీ, అభివృద్ధి పనులు, ఇతర సమస్యలను గ్రామస్తులు జీఎం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందిజేశారు. సానుకూలంగా స్పందించిన జీఎం త్వరతిగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లద్నాపూర్, పన్నూర్ సర్పంచులు వనం రాంచంద్రరావు, చిందం మహేష్, లద్నా పూర్ ఉపసర్పంచ్ అద్దూరి శ్రీకాంత్, మాజీ ఎంపీ టీసీ రొద్ద శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ తొట్ల మధునయ్యలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవ సర్పంచ్‌కు ఎంపీ నిధులు అందజేత





**అభివృద్ధే... నా పనితీరుకు సమాధానం**

**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

**కోహెడ, మార్చి 01 (నినాదం) :** మండలంలోని విజయ్‌నగర్ కాలనీ గ్రామంలో బీజేపీ తరపున సర్పంచ్‌గా కాతం (సాదుల) అమూల్యరాజశేఖర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గ్రామాన్ని సందర్శించి ఎంపీ నిధుల కాపీని పాలకవర్గానికి అందజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.10 లక్షల నిధులు విడుదల చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోహెడ మండలంలో ఇప్పటివరకు రూ.40 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశానని పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేయడమే తన లక్ష్యమని, అభివృద్ధే తన పనితీరుకు సమాధానమని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.బీజేపీ సర్పంచులు గెలిచిన గ్రామాలకు ప్రత్యేకంగా అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. విజయ్‌నగర్ కాలనీకి ఇప్పటికే విడుదల చేసిన రూ.10 లక్షలతో పాటు సీసీ రోడ్ల నిర్మాణానికి మరో రూ.15 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గతంలో గ్రామానికి వాటర్ ప్లాంట్, సీసీ రోడ్ల కోసం రూ.8 లక్షలు అందజేశానని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఖమ్మం వెంకటేశం, జాలిగం రమేష్, బీజేపీ సర్పంచ్‌లు మ్యాకాల స్వర్ణలతసురేందర్ రెడ్డి, పకీడే సంపత్, మాచర్ల కుమార్, మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి, పోలోజు సంతోష్, మంతుర్తి శ్రీకాంత్, మాజీ ప్రజాప్రతినిధులు దొడ్డి శ్రీనివాస్, ద్యాగటి సురేందర్, మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్గత సీసీ రోడ్లకు శ్రీకారం





**నల్లబెల్లి, మార్చి 1 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని పలు గ్రామాల్లో గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో నాగరాజుపల్లి, ముచింపుల, రంగాపురం గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.గ్రామాల వారీగా నిధుల కేటాయింపు నాగరాజుపల్లి గ్రామంలో రూ.8 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ముచ్చింపుల గ్రామంలో రూ.20 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రంగాపురం గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మొత్తం రూ.48 లక్షల వ్యయంతో పనులు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.ప్రజలకు ప్రయోజనం, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నాణ్యమైన రహదారుల నిర్మాణం వల్ల రాకపోకలు సులభతరం అవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే మట్టి రోడ్ల సమస్యలు తొలగిపోతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపర్చేందుకు కృషి కొనసాగుతుందని తెలిపారు.సీసీ రోడ్లు నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామాల్లో శుభ్రత మెరుగుపడి, విద్యార్థులు, రైతులు, మహిళలకు, సౌకర్యవంతమైన రవాణా అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ,నియోజకవర్గ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, మండల ముఖ్య నాయ కులు,,ప్రజాప్రతినిధులుపార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అభివృద్ధి పనులు వేగవంతం కావాలని కోరుతూ కృతజ్ఞతలు తెలిపారు.

## భూదాన్ కాలనీ వాసులకు
# కూల్చిన స్థలంలోనే ఇండ్లు నిర్మించి ఇవ్వాలి



**ఖమ్మం టౌన్, మార్చి 01 (నినాదం) :** ఖమ్మం పట్టణంలో వెలుగుమట్ల భూదాన్ కాలనీలో గత 12 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న దాదాపు రెండు వేల కుటుంబాలకు చెందిన పట్టణ కార్మికుల నివాసాలను ప్రభుత్వ అధికారులు ఏకపక్షంగా కూల్చివేయడాన్ని మానవ హక్కుల వేదిక తీవ్రంగా ఖండిస్తున్నది. తేదీ 24 ఫిబ్రవరి 2026 న భూదాన్ భూముల్లో ఏర్పాటు చేసుకున్న సుమారు 800 నివాసాలను తెల్లవారి ఆరు గంటలకు అకస్మాత్తుగా సుమారు 2000 మంది పోలీసులను మోహరించి, 50 బుల్డోజర్ లతో కూల్చివేసి 800 కుటుంబాలను రోడ్డుపాలు చేసిన ప్రభుత్వ దురాగతాన్ని వర్ణించటానికి మాటలు సరిపోవు. అతి సామాన్యులపై రాజకీయ, ఆర్థిక బలం ఉన్న స్వార్థపరులు అధికార యంత్రాంగం తోడ్పాటుతో చేసిన దారుణ అత్యాచారం ఇది. ఈ భూమి నిజానికి ప్రభుత్వ భూమి కూడా కాదు. భూదాన్ ఉద్యమంలో భాగంగా భూములను పేదలకు కేటాయించే నిమిత్తం దానం చేయబడిన ఒక ట్రస్టుకు చెందినది. ఆ భూదాన భూముల ట్రస్టు 2014 లో ఇళ్లు లేని పేదలకు ప్రతి ఒక్క కుటుంబానికి 100 గజాల చొప్పున కేటాయిస్తూ లేఅవుట్ ను చేయించి , భూదాన పత్రాలు ఇచ్చింది. అటువంటి ప్రతీ పత్రం కాపీని రెవెన్యూ అధికారులకు కూడా పంపించి, తగు చర్యలు తీసుకొని చట్టబద్ధంగా ఈ భూమిపై వారికి శాశ్వత నివాస పట్టాలు ఇవ్వాలని కూడా కోరింది. వారి కోర్కెలను కానీ తీర్మానాలను కానీ భూదాన్ భూముల పైన వారికి గల ప్రత్యేక అధికారాలను గాని ప్రభుత్వం పట్టించుకోకుండా 2014 నుంచి నివాసం ఉంటున్న వారి ఇళ్లను దారుణంగా కూల్చి వేయటం రాజ్యాంగబద్ధంగా వారికి గల నివాస హక్కులను కాలరాయటమే. ప్రభుత్వానికి ప్రత్యక్షంగా హక్కు కూడా లేని భూదాన్ భూముల్లో వాళ్ళు నివసిస్తూ ఉంటే, ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం స్వయంగా ఇల్లు కట్టించాల్సింది పోయి, కేసు హై కోర్టులో ఉన్నప్పటికీ, నివాసితులకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా, వారి పైన అకస్మాత్తుగా దాడి చేసి, వారి వస్తు సామాగ్రిని తీసుకునే సమయం కూడా ఇవ్వకుండా కూల్చి వేయటం నాగరిక ప్రభుత్వం చేయాల్సిన పనేనా ఇలా ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వారి ఇళ్లపై దాడి చేయటం ప్రభుత్వం చేసే పనిలాగా లేదు. ఇది, పేదల భూమిని బలవంతంగా లాక్కునే భూ మాఫియాకు కావలసిన పనిని ప్రభుత్వం చేసిపెట్టినట్టుగా ఉంది. ఇలా అకస్మాత్తుగా రోడ్లపై పడ్డ కుటుంబాలు నిలవడానికి నీడలేక, వండుకొని తినటానికి అవకాశాలు లేక చెట్ల కింద బ్రతకాల్సిన స్థితికి ప్రభుత్వం వారిని నెట్టి వేసింది.

మా డిమాండ్లు

1. ప్రభుత్వం బేషరతుగా తన చర్యకు పశ్చాత్తాపం ప్రకటిస్తూ కూల్చివేసిన ఇళ్ల స్థానాలలో బాధితులకు కొత్త ఇళ్ళు నిర్మించి ఇవ్వాలి.
2. కూల్చివేతలో భాగంగా నష్టపోయిన వస్తు సామాగ్రిని కొనుగోలు చేయడం కోసం మరియు పునరావాస అవసరాల కోసం ప్రతి కుటుంబానికి పది లక్షల రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలి.
3. భూదాన్ యజ్ఞ బోర్డ్ సూచించిన ప్రకారం ప్రతి కుటుంబానికి వంద గజాల భూమిని రిజిస్టర్ చేసి ఇవ్వాలి.
4. ఆ కాలనీ పునర్నిర్మించి వారికి కావలసిన కరెంట్, మంచి నీరు, రోడ్లు మొదలగు మౌలిక సదుపాయాల వ్యవస్థను ఏర్పరచాలి.
5. ఈ దారుణానికి కారణమైన భూమాఫియాపై మరియు వారితో అంట కాగిన ప్రభుత్వ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక బృందంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బాధావత్ రాజు, ఖాదర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి టి. హరికృష్ణ, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి దిలీప్ గార్లు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు రాజకీయంగా
# ప్రాధాన్యత ఇవ్వని వారిని తిరస్కరించాలి



**మిర్యాలగూడ మార్చి 1( నినాదం):** రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వని వారిని తిరస్కరించాలని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక వాసవి భవన్‌లో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన ఆర్యవైశ్య అభ్యర్థులకు సన్మాన సభలో అఖిలభారత ఆర్యవైశ్య మహిళా నాయకురాలు రాయపూడి భవాని, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు తెడ్ల జవహర్ బాబు, పందిరి రవీందర్, చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీతాలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్యులకు అన్ని రాజకీయ పార్టీల నుండి సరైన ప్రాధాన్యత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ పదవి ఆర్యవైశ్య ప్రముఖులకే కేటాయిస్తామని పలువురు రాజకీయ ప్రముఖులు అధికార ప్రతినిధులు ప్రకటించినప్పటికీ జనరల్ మహిళకు రిజర్వేషన్ కేటాయించిన మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ పదవిని ఉద్దేశపూర్వకంగా బీసీ మహిళలకు కేటాయించడం అన్యాయమన్నారు. పదవులు శాశ్వతం కాదని కనీస గౌరవం కూడా ఇవ్వని వారిని గుర్తుంచుకోవాలని, ఆర్యవైశ్యులు ఏ పార్టీ ద్వారా పనిచేస్తున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఆయా ప్రాంతాలలో ఆర్యవైశ్యులు ఎన్నికల బరిలో ఉంటే వారికి ఓటు వేసి తమ నైతిక విలువలను చూపాలని పిలుపునిచ్చారు. మన ఓటు మన వాళ్లకే వేయాలనే సంకల్పం రావాలని,ఓటు వేసే ముందు వాసవీ మాతాను స్మరించుకోవాలన్నారు. ఆర్యవైశ్యులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా స్పందించే వరకే మద్దతు తెలపాలని అన్నారు. ఆర్య వైశ్యులు అంటే వ్యాపారం వ్యాపారం చేసుకుంటారని వారికి రాజకీయ ప్రాధాన్యత ఎందుకని చిన్న చూపు ఉందని దీనిని ప్రతిఘటించాల్సిన నైతిక బాధ్యత ప్రతి ఒక్క ఆర్యవైశ్యులపై ఉందని అన్నారు. పదవులు పొందిన ఆర్యవైశ్యులు తమ పనులకే వచ్చిన ఆర్యవైశ్యులను ఆదరించాలని వారి పనుల విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ఆర్యవైశ్యులు సామాజిక రాజకీయ అంశాలలో తమ ధోరణి మార్చుకొని తాము దేనికైనా సిద్ధం అనే విధంగా తయారు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు సాధించిన ఆర్యవైశ్య అభ్యర్థులు పందిరి గీత గుడిపాటి క్రాంతి నవీన్, మిట్టపల్లి శ్రీదేవి కృష్ణయ్య లను ఆర్యవైశ్య సంఘం, అసోసియేషన్, వివిధ వాసవి క్లబ్ ప్రతినిధులతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కర్నాటి రమేష్, పట్టణ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, బందర్ కుశలయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మి, గుడగుంట్ల శరణ్య గణేష్, లకుమారపు సుష్మ శ్రీధర్, చిల్లంచర్ల శ్రీనివాస్ జయిని రాములు, లకుమారపు పాండురంగయ్య, వరుణ్ లతోబాటు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, వివిధ వాసవి క్లబ్ చైర్మన్లు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నమూనా అసెంబ్లీ సెషన్ పై విద్యార్థులకు అవగాహన





**చెన్నూరు మార్చ్ 01 (నినాదం):** చెన్నూర్ అభ్యాస్ స్కూల్‌లో నమూనా అసెంబ్లీ (మాక్ అసెంబ్లీ) నిర్వహణ చెన్నూర్ పట్టణంలోని అభ్యాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణం ఒక శక్తివంతమైన శాసనసభగా మారింది. విద్యార్థులు నిర్వహించిన 'నమూనా అసెంబ్లీ సెషన్ అత్యంత విజయవంతమైంది. ప్రజాస్వామ్య విధానాలు, పాలన శాసన ప్రక్రియపై విద్యార్థులకు ఆచరణాత్మక అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించారు నాయకత్వ పాత్రల్లో మెరిసిన విద్యార్థులు ఈ నమూనా సెషన్‌లో విద్యార్థులు వివిధ రాజ్యాంగ మరియు రాజకీయ పాత్రలను ఎంతో హుందాగా పోషించారు తనుగుల సురేష్ స్పీకర్‌గా వ్యవహరించి, సభను సమర్థవంతంగా నడిపించారు అన్విత రెడ్డి గవర్నర్ పాత్రలో అలరించారు మరికొందరు విద్యార్థులు జనరల్ సెక్రటరీ, క్యాబినెట్ మంత్రులు మరియు ఎమ్మెల్యేల పాత్రల్లో ఒదిగిపోయారు.సభలో "ప్రభుత్వ పక్షం" మరియు "ప్రతి పక్షం" మధ్య జరిగిన వాడివేడి చర్చలు నిజమైన అసెంబ్లీని తలపించాయి. విద్యార్థుల ప్రసంగ పాటవం, ప్రజా సమస్యలపై వారికి ఉన్న అవగాహన చూసి ప్రేక్షకులు ముగ్ధులయ్యారు గర్వపడ్డ తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన తల్లిదండ్రులు, తమ పిల్లలు సంక్లిష్టమైన రాజకీయ అంశాలపై చర్చిస్తుంటే ఎంతో గర్వంగా, ఆసక్తిగా గమనించారు. యువ విద్యార్థులలో ఆత్మవిశ్వాసం మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పాఠశాల యాజమాన్యం నొక్కి చెప్పింది ఈ పిల్లలు ఇంత స్పష్టతతో చర్చించడం చూస్తుంటే మన ప్రజాస్వామ్య భవిష్యత్తుపై నమ్మకం కలుగుతోంది. వారి ప్రదర్శన వృత్తిపరంగా ఉంది," అని ఒక విద్యార్థి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం పాఠశాల యాజమాన్యం పర్యవేక్షణలో విజయవంతంగా జరిగింది. ఇందులో కరస్పాండెంట్ శ్యామ్ సుందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సురేష్, బోధనా సిబ్బంది మరియు స్థానిక విద్యాభిమానులు పాల్గొన్నారు. విద్యార్థుల కష్టాన్ని, వారి సహజ సిద్ధమైన నటనను యాజమాన్యం అభినందించింది. పాఠ్యపుస్తకాల కంటే ఇటువంటి అనుభవపూర్వక అభ్యాసం విద్యార్థులకు ఎక్కువ కాలం గుర్తుండిపోతుందని వారు పేర్కొన్నారు.

# సమగ్ర విద్యతో సమానత్వ సమాజ నిర్మాణం!



విద్య అనేది మనిషి జీవితాన్ని మార్చే జ్ఞాన ప్రక్రియ. అది కేవలం పాఠశాలల్లో, కళాశాలలో పుస్తకాలు చదవడం మాత్రమే కాదు,మనస్సును, ఆలోచనలను, ప్రవర్తనను, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే అతి పెద్ద జీవన పద్ధతి.
విద్య అనేది మనిషిని లోపల నుంచి మార్చే మహోన్నత మార్గం. నైపుణ్యంతో ముందుకు నడిపిస్తుంది, నీతి విలువలతో సరైన మార్గం చూపిస్తుంది, నవచైతన్యంతో ప్రపంచాన్ని మార్చే ధైర్యం ఇస్తుంది. ఈ మూడు లక్షణాలు కలిసినప్పుడే వ్యక్తి సంపూర్ణంగా ఎదుగుతాడు, సమాజం అభివృద్ధి చెందుతుంది, దేశం ముందుకు సాగుతుంది. విద్య అనేది వ్యక్తి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన సాధనం. ఇది కేవలం పుస్తకాల జ్ఞానం లేదా పరీక్షల మార్కుల వరకే పరిమితం కాదు. నిజమైన విద్య అంటే మనిషి ఆలోచనా విధానాన్ని మార్చే శక్తి, జీవితాన్ని సార్థకం చేసే మార్గదర్శకం. నేటి వేగవంతమైన ప్రపంచంలో నైపుణ్యాలు, నీతి, నవ చైతన్యం వంటి మూడు ముఖ్యాంశాలు ప్రతి ఒక్కరికి అత్యంత అవసరమైనవి. ఇవన్నీ కలిగినప్పుడు మాత్రమే వ్యక్తి సంపూర్ణ వికాసం సాధ్యమవుతుంది. ఈ పరిపూర్ణతను అందించే మార్గమే సమగ్ర విద్య.
నైపుణ్యం ఆధునిక ప్రపంచానికి పునాది, ప్రపంచం మారుతోంది. జ్ఞానం కంటే నైపుణ్యాలే నేటి ఉద్యోగ విపణిలో ముఖ్యం అవుతున్నాయి. కంప్యూటర్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్, సమస్య పరిష్కరణ, నాయకత్వ లక్షణాలు వంటి అనేక నైపుణ్యాలు వ్యక్తిని విజయ వంతుడిగా నిలబెట్టే మెట్లు. సాంప్రదాయ విద్యలో నైపుణ్యాల మీద పెద్దగా దృష్టి ఉండలేదు. కానీ పుస్తకాల్ని కంఠస్థం చేసే విద్యతో ఉద్యోగాలు కూడా రాకపోవడం, ఆత్మవిశ్వాసం తగ్గిపోవడం వంటి సమస్యలు ఏర్పడ్డాయి. కాబట్టే విద్యా వ్యవస్థ నైపుణ్యాల పెంపు వైపు మళ్లాలి. పాఠశాల స్థాయి నుండే ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, ప్రయోగాలు, ప్రాక్టికల్ శిక్షణ, డిజిటల్ లిటరసీ వంటి అంశాలను బలపరచాలి. నైపుణ్యం ఉన్న విద్యార్థి ప్రపంచంలో ఎక్కడైనా అవకాశాలను సృష్టించగలడు.

ఎడిటోరియల్

నీతి వ్యక్తిత్వ వికాసానికి నిత్యావసరం, నైపుణ్యాలు ఉన్నప్పటికీ విలువలు లేకపోతే వ్యక్తి సమాజానికి హానికరుడు అయిపోతాడు. నీతి అనే విలువ మనిషిని లోపలినుంచి మార్చుతుంది. నిజాయితీ, దేశభక్తి, బాధ్యతా భారతం, పరస్పర గౌరవం, కరుణ, సేవాభావం ఇవన్నీ నీతి ద్వారా వచ్చే అంశాలు.
ప్రస్తుత కాలంలో విలువలు తగ్గిపోతున్నాయని మనం ప్రతిరోజూ చూస్తున్నాం. సాంకేతికత పెరుగుతున్న కొద్దీ మానవత్వం తగ్గిపోకుండా చూసుకోవడం కూడా విద్యా వ్యవస్థ బాధ్యతే. విలువల పాఠాలు, కథలు, సమాజ సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన, గురుశిష్య సంబంధాల పట్ల గౌరవం ఇవన్నీ విద్యార్థుల్లో నీతిని పెంపొందించగల అంశాలు. మంచి విలువలతో ఉన్న విద్యార్థి భవిష్యత్తులో మంచి పౌరుడిగా మారతాడు.
నవ చైతన్యం అభివృద్ధికి కొత్త దారి, భవిష్యత్తు నవ చైతన్యాన్ని కోరుతోంది. కొత్త ఆలోచనలు, కొత్త ప్రయోగాలు, కొత్త పరిష్కారాలే ప్రపంచాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనను ప్రోత్సహించడం అనేది సమగ్ర విద్యలో కీలకఅంశం. కేవలం పాఠాలు నేర్పించడం సరిపోదు. ఆ పాఠాలపై సందేహాలు అడగడం, కొత్త ప్రయోగాలు చేయడం, వైఫల్యం భయపడకుండా ముందుకు సాగడం వంటి ధైర్యం విద్యార్థికి ఉండాలి. ల్యాబ్‌లు, ఇన్నోవేషన్ క్లబ్‌లు, సైన్స్ ఫెయిర్‌లు, స్టార్టప్ ఆలోచనలకు ప్రోత్సాహం ఇవన్నీ నవ చైతన్యాన్ని పెంపొందించే మార్గాలు.
నవ చైతన్యంతో ఉన్న విద్యార్థి ఉద్యోగం కోసం వెతకడు, ఉద్యోగాలను సృష్టించే సామర్థ్యం కలిగి ఉంటాడు. సాంకేతిక రంగం నుంచి వ్యవసాయం వరకు ప్రతిచోటా ఈ సృజనాత్మక ఆలోచనకు అవసరం పెరిగింది.
సమగ్ర విద్య అనేది విద్యార్థిని ఒకే కోణంలో కాకుండా పలు కోణాలలో ఎదగనిచ్చే ప్రక్రియ. అందులో విద్యా జ్ఞానం, సృజనాత్మకత, నైతికత, సామాజిక బాధ్యత, శారీరక ఆరోగ్యం, భావోద్వేగ పరిపక్వత అన్నీ సమపాళ్లలో ఉండాలి. పుస్తకాల జ్ఞానంతో పాటు జీవితానికి అవసరమైన విలువలను నేర్పడం, నైపుణ్యాలను పెంపొందించడం, సమస్యలను సృజనాత్మకంగా పరిష్కరించే ఆలోచనను పోషించడం ఇవన్నీ సమగ్ర విద్య లక్ష్యాలు.
సమగ్ర విద్య ఎందుకు అవసరం అంటే సమాజంలో మార్పులు వేగంగా జరుగుతున్న ఈ యుగంలో సమగ్ర విద్య అనేది చాలా కీలకం. ఎందుకంటే ఇది వ్యక్తిని జ్ఞానం కలిగినవాడిగా, నైపుణ్యం ఉన్నవాడిగా, విలువలు పాటించే పౌరుడిగా, సృజనాత్మక ఆలోచకుడిగా మారుస్తుంది. దేశ అభివృద్ధికి ఇలాంటి పౌరులే అవసరం. పాఠశాలల నుండి ఉన్నత విద్యా సంస్థల వరకు సమగ్ర విద్యను అమలు చేయడం వల్ల ఆరోగ్యవంతమైన, ఆత్మవిశ్వాసంతో నిండిన, బాధ్యత గల, ఆవిష్కరణాత్మక యువత పెరిగి దేశాన్ని ముందుకు నడిపించగలుగుతుంది. విద్య అనేది వ్యక్తిని మాత్రమే కాకుండా, సమాజాన్ని, దేశాన్ని కూడా మార్చగల మహాశక్తి. నైపుణ్యం, నీతి, నవ చైతన్యం ఈ మూడు అంశాలు ఏ ఒక్కరి జీవితాన్నైనా సార్థకంగా మార్చగలవు. కానీ ఇవన్నీ ఒకే చోట పొందాలంటే సమగ్ర విద్య తప్పనిసరి అవసరం దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థలో మార్పులు వేగం పుంజుకుంటున్నాయి. నూతన యుగ అవసరాలకు అనుగుణంగా పాఠశాలల నుండి ఉన్నత విద్య వరకు సమగ్ర విద్య, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ అభ్యాసం వంటి అంశాలు ప్రముఖ స్థానం సంపాదిస్తున్నాయి. విద్యా నిపుణుల అభిప్రాయం ప్రకారం, విద్య అంటే కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థి వ్యక్తిత్వాన్ని అన్ని కోణాల్లో అభివృద్ధి చేసే సమగ్ర ప్రక్రియ కావాలని సూచిస్తున్నారు. ఇటీవలి సంవత్సరాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా విధానాల్లో కూడా ఈ మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాఠశాలల్లో కొత్త కార్యక్రమాలు, నైపుణ్య ఆధారిత కోర్సులు, సాంకేతిక పరికరాల వినియోగం పెరగడంతో విద్యార్థుల అభ్యాస పద్ధతుల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయి.
ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, జీవన నైపుణ్యాలు, విలువల విద్య వంటి అంశాలను తరగతులలోకి తీసుకువస్తూ పాఠశాలలు విద్యార్థులను భవిష్యత్తు వైపు తీర్చిదిద్దుతున్నాయి. విద్యా నిపుణులు చెబుతున్నదేమిటంటే, నేటి తరం ఉద్యోగాలకే కాదు, జీవితానికి సిద్ధము అవ్వాలి. అందుకోసం నైపుణ్యం, నీతి, సృజనాత్మకత కలిసి నడిచే విద్య అవసరం అని. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనను పెంపొందించే ఆవిష్కరణ క్లబ్‌లు, ల్యాబ్‌లు, సైన్స్ ఫెయిర్లు కూడా విద్యాసంస్థల్లో ప్రాధాన్యం పొందుతున్నాయి.
డిజిటల్ విద్యాభ్యాసం గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెద్దఎత్తున విస్తరిస్తుండటం మరో ముఖ్య పరిణామంగా భావిస్తున్నారు.
ఆన్ లైన్ క్లాసులు, స్మార్ట్ క్లాసరూమ్‌లు, డిజిటల్ లైబ్రరీలు విద్యను మరింత చేరువ చేస్తున్నాయి. మొత్తం మీద విద్యా రంగంలో జరుగుతున్న ఈ మార్పులు సమీప భవిష్యత్తులో దేశ యువతకు మరింత బలమైన భవిష్యత్తును అందించనున్నాయి. విద్యార్థులు నైపుణ్యవంతులుగా, విలువలను పాటించే పౌరులుగా, కొత్త ఆలోచనలతో ముందుకు సాగేందుకు ఈ సంస్కరణలు మేలుచేస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.
కాబట్టి నేటి తరానికి సరైన విద్య అంటే కేవలం పుస్తకాలు కాదు, మంచి విలువలు, జీవిత నైపుణ్యాలు, సృజనాత్మకత, సమస్య పరిష్కరణ, ఆధునిక జ్ఞానం ఇవన్నీ కలగలిపిన బహుముఖ విద్య సమగ్ర విద్యను ప్రతి విద్యా సంస్థలో అమలు చేసినప్పుడే మన దేశం నిజమైన అర్థంలో విజ్ఞానభారతంగా వెలుగొందుతుంది.

సొప్పరి నరేందర్
యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్
9553958648

# కౌమార బాలికలకు వరంగా మారిన హెచ్‌పివి టీకా ఉద్యమం!

### (కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "ఉచిత హెచ్‌పివి టీకా ఉద్యమ కార్యాచరణ" శుభ సందర్భంగా)

భారతదేశవ్యాప్తంగా నేడు 14 – 15 ఏండ్ల వయస్సు కలిగిన కౌమార బాలికలు 1.15 కోట్లు ఉన్నారు. దేశం నుంచి గర్భాశయ క్యాన్సర్‌ను తరిమేయడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగంగా "హెచ్‌పివి (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) టీకా"లను 14 ఏండ్లు దాటిన బాలికలను గుర్తించి ఉచితంగా అందించడం జరగడం హర్షదాయకం. భారత ప్రభుత్వం సదుద్దేశంతో చేపట్టిన ఈ కార్యాచరణతో కౌమార దశ బాలికల ఆరోగ్య రక్షణకు ఖరీదైన టీకాలను ఉచితంగా అందించడం ద్వారా వారి జీవితకాలంలో ప్రమాదకర గర్భాశయ క్యాన్సర్ నుంచి విముక్తి కలుగుతుంది. కోటి మంది కౌమార బాలికలను గుర్తించి 90 రోజుల్లో హెచ్‌పివి టీకాలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో (ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్యశాలలు, ప్రైమరీ హెల్త్ కేంద్రాలు) ఉచితంగా ఇవ్వడం ముదావహం. హెచ్‌పివి టీకాలను అందిస్తున్న 160 దేశాల జాబితాలో భారత్ చేరడం ఆనందదాయకం. 2006 నుంచి ప్రపంచవ్యాప్తంగా 500 మిలియన్ల టీకాలను ఇవ్వడం జరిగింది. సాధారణంగా ఒకరి చర్మం నుంచి మరొకరి చర్మం ద్వారా లేదా లైంగిక సంబంధాల వల్ల హెచ్‌పివి వైరస్ సోకుతుంది కాబట్టి 14 ఏండ్ల వయస్సు కలిగిన బాలికలకు జీవితకాల రక్షణగా ఈ టీకాలు ఉపయోగపడతాయి.

**డిజిటల్ జీవనశైలిలో ఆరోగ్య సురక్ష :**

మహిళల ప్రాణాలను హరిస్తున్న "గర్భాశయ క్యాన్సర్" లేదా "సర్వైకల్ క్యాన్సర్" నివారణ దిశగా ఆలస్యంగానైనా పటిష్ట అడుగులు పడడం సంతోషదాయకం. నేటి జిజిటల్ కాలంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణ మార్పులు, కోరలు చాస్తున్న కాలుష్యం లాంటి కారణాలతో మహిళలను గర్భాశయ క్యాన్సర్ భూతం భయపెడుతోంది. దేశంలో మహిళల క్యాన్సర్లలో 2వ స్థానంలో గర్భాశయ క్యాన్సర్ ఉన్నది. భారతదేశంలో ప్రతి ఏటా దాదాపు 80,000 కొత్త క్యాన్సర్ కేసులు నమోదు కావడం, ప్రతి ఏటా సగటున 42,000 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడి మరణించడం నమోదు అవుతున్నది. రాబోయే ఏండ్లలో మరో 10 శాతం వరకు ఈ ప్రాణాంతక కేసులు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. హెచ్‌పివి వైరస్ వల్ల సంక్రమించే గర్భాశయ క్యాన్సర్‌ను అంతం చేయడానికి హెచ్‌పివి టీకాలు దోహదపడపతున్నాయి. ఈ టీకా ఉద్యమంలో భాగంగా 14 ఏండ్లు నిండి 15 ఏండ్ల లోపు వయస్సు ఉన్న కౌమార బాలికలకు అందరికీ ఈ టీకాలను ఉచితంగా అందించడం జరుగుతున్నది. తెలంగాణలో దాదాపు 4 లక్షల బాలికలకు రాబోయే 3 మాసాల్లో ఈ టీకాలను ఉచితంగా ఇవ్వడానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ప్రైవేట్‌గా ఈ టీకా తీసుకోవడానికి రూ 3,000 – 4,000 ఖరీదు అవుతుంది. రానున్న మూడు నెలల్లో ఈ టీకాలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా ఇవ్వడం జరుగుతోంది. అప్పుడే 14 ఏండ్లు నిండిన ఆడ బిడ్డను గుర్తించి అందరికీ ఈ టీకాలను అందిద్దాం, గర్భాశయ క్యాన్సర్ రహిత మహిళా భారతాన్ని నిర్మిద్దాం.

**దేశవ్యాప్తంగా 90-రోజుల హెచ్‌పివి వ్యాక్సిన్ డ్రైవ్:**

తల్లితండ్రులు లేదా సంరక్షకుల అనుమతితో ఉచితంగా ఇచ్చే ఈ టీకాలకు ప్రత్యేక పేర్ల నమోదు అవసరం ఉండదు. టీకాలు తీసుకునే బాలికలు తమ వయస్సు ధ్రువీకరణ పత్రాలను సమర్పించడం తప్పనిసరి అవుతుంది. భారత్‌లో చేపట్టిన ఈ టీకాలను ప్రస్తుతం ఒక డోసుగా ఇస్తున్నారు. కొన్ని దేశాల్లో రెండు లేదా మూడు డోసుల టీకాలను కూడా ఇవ్వడం జరుగుతోంది.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# అణు ఉద్రిక్తతల నుంచి వైమానిక దాడుల వరకు..

## ఖమేనీ మరణం పూర్వాపరాలు

## మధ్యప్రాచ్యంపై యుద్ధ మేఘాలు: ఖమేనీ మృతి తర్వాత ప్రాంతీయ రాజకీయం

**2026 ఫిబ్రవరి 28న మధ్యప్రాచ్య ఆకాశంలో మొదలైన అగ్నికీలలు కేవలం ఒక దేశ సరిహద్దులను మాత్రమే కాక, ప్రపంచ రాజకీయ సమతుల్యతను కుదిపేశాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు ఇజ్రాయెల్ సంయుక్తంగా ప్రారంభించిన విస్తృత వైమానిక దాడుల్లో అయతుల్లా అలీ ఖమేనీ మరణించినట్టు అధికారిక ప్రకటన వెలువడటంతో, నలభై ఏళ్లకు పైగా ఒకే ధ్రువంగా నిలిచిన ఇరాన్ రాజకీయ వ్యవస్థ ఒక్కసారిగా అనిశ్చితి గర్భంలోకి జారి పోయింది. ఈ సంఘటనను ఒకే కోణంలో చూడలేము; దీని వెనుక సుదీర్ఘ పూర్వాపరాలు, అణు వివాదాలు, ప్రాదేశిక శక్తి పోటీలు, మతాధారిత రాజకీయ సిద్ధాంతాలు, అంతర్జాతీయ వ్యూహాత్మక లెక్కలు అన్నీ పరస్పరం మిళితమై ఉన్నాయి.**



1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత ఏర్పడిన ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్‌లో "సుప్రీం లీడర్" పదవి అత్యున్నత అధికారం. ఆ పదవిలో 1989 నుంచి కొనసాగిన ఖమేనీ మూడు దశాబ్దాలకు పైగా దేశ సైనిక, న్యాయ, విదేశాంగ వ్యవస్థలపై నిర్ణయాత్మక ప్రభావం చూపించాడు. పార్లమెంటు, అధ్యక్ష పదవి ఉన్నప్పటికీ, విప్లవ సంరక్షణ దళాలపై, న్యాయ వ్యవస్థపై, రాష్ట్ర ప్రసార మాధ్యమాలపై తుది మాట సుప్రీం లీడర్‌కే ఉంటుంది. 85 సంవత్సరాల వయస్సు దాటినప్పటికీ, ఆరోగ్య సమస్యలపై అప్పుడప్పుడు ఊహాగానాలు వచ్చినా, ఆయన అధికారంలో చలనం కనిపించలేదు. అణు కార్యక్రమంపై పాశ్చాత్య దేశాలతో జరిగిన ఒప్పందాలు, వాటి రద్దులు, ఆంక్షలు, తిరుగుబాట్లు——ఈ సమస్తంలో ఖమేనీ వైఖరి ఎప్పుడూ కఠినంగానే నిలిచింది.

ఇరాన్ అణు కార్యక్రమం గత రెండు దశాబ్దాలుగా ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. యురేనియం శుద్ధి శాతం 60కు చేరుకుందని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నివేదికలు సూచించిన సందర్భాలు ఉన్నాయి. 2015లో కుదిరిన అణు ఒప్పందం తర్వాత కొంత ఉపశమనం వచ్చినా, తరువాతి రాజకీయ మార్పులతో అది దెబ్బతింది. అమెరికా ఆంక్షలు మరింత కఠినతరమయ్యాయి. చమురు ఎగుమతులు తగ్గాయి. దేశీయ ద్రవ్యోల్బణం అధికారిక గణాంకాల ప్రకారం 40 శాతాన్ని దాటిన సంవత్సరాలు నమోదయ్యాయి. యువత నిరుద్యోగం 25 శాతం పైగా ఉందని స్వతంత్ర అంచనాలు చెబుతున్నాయి. ఈ ఆర్థిక ఒత్తిళ్ల మధ్య కూడా ఇరాన్ తన ప్రాంతీయ ప్రభావాన్ని విస్తరించేందుకు సిరియా, ఇరాక్, లెబనాన్, యెమెన్ ప్రాంతాల్లో అనుబంధ బలగాలకు మద్దతు ఇచ్చిందని పాశ్చాత్య విశ్లేషణలు పేర్కొన్నాయి. ఈ పరిణామాలన్నీ అమెరికా–ఇజ్రాయెల్ భద్రతా ఆందోళనలకు కారణమయ్యాయి.

ఇజ్రాయెల్ చాలా కాలంగా ఇరాన్ అణు సామర్థ్యాన్ని తన జాతీయ భద్రతకు ప్రత్యక్ష ముప్పుగా పేర్కొంటూ వచ్చింది. అణు ఆయుధ సామర్థ్యం సాధిస్తే ప్రాంతీయ శక్తి సమీకరణ పూర్తిగా మారిపోతుందని అది వాదించింది. అమెరికాతో కలిసి వ్యూహాత్మక సహకారం పెంచుతూ, రహస్య సమాచార సేకరణ, సైబర్ దాడులు, లక్ష్యిత హత్యలు వంటి పద్ధతులు గతంలోనూ ఉపయోగించ బడ్డాయని అంతర్జాతీయ పరిశోధనలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో 2026 ఫిబ్రవరి చివరి వారంలో సంయుక్త ఆపరేషన్‌కు తుది రూపం ఇచ్చినట్లు వార్తలు వెల్లడించాయి.

ఫిబ్రవరి 28 తెల్లవారు జామున ప్రారంభమైన దాడులు బహుళ దశల్లో సాగినట్లు సైనిక వర్గాలు వివరించాయి. సుమారు 200కు పైగా యుద్ధ విమానాలు, దూర ప్రయాణ క్రూయిజ్ క్షిపణులు, డ్రోన్ వ్యవస్థలు వినియోగించ బడినట్టు అంచనాలు ఉన్నాయి. టెహ్రాన్ సమీపంలోని సైనిక స్థావరాలు, అణు సంబంధిత పరిశోధన కేంద్రాలు, విప్లవ సంరక్షణ దళాల నియంత్రణ భవనాలు లక్ష్యాలుగా ఎంపికయ్యాయి. అత్యంత భద్రత కలిగిన ప్రాంతంగా భావించిన సుప్రీం లీడర్ నివాస సముదాయంపై కూడా ఖచ్చితమైన దాడి జరిగినట్లు తరువాతి నివేదికలు తెలిపాయి. గంటల వ్యవధిలోనే ఇరాన్ రాష్ట్ర మాధ్యమాలు ఖమేనీ మరణాన్ని ధృవీకరించాయి. అధికారిక ప్రకటనలో ఆయనను "విప్లవ వీరమరణం పొందిన నాయకుడు"గా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా 40 రోజులపాటు సంతాపం ప్రకటించారు.

ఈ వార్త బయటకు రావడంతో అంతర్జాతీయ వేదికలపై తక్షణ ప్రతిస్పందనలు వెల్లువెత్తాయి. అమెరికా అధ్యక్షుడు ఈ ఆపరేషన్‌ను "ప్రాంతీయ భద్రత కోసం అవసరమైన చర్య"గా పేర్కొన్నాడు. ఇజ్రాయెల్ నాయకత్వం "అస్తిత్వ ముప్పును నివారించిన చారిత్రాత్మక చర్య"గా వివరించింది. మరోవైపు రష్యా, చైనా వంటి దేశాలు సార్వభౌమాధికారంపై ఉల్లంఘనగా విమర్శించాయి. ఐక్యరాజ్య సమితి అత్యవసర భద్రతా మండలి సమావేశం నిర్వహించింది. యూరోపియన్ దేశాలు ఉద్రిక్తతలను తగ్గించాలంటూ పిలుపునిచ్చాయి.

ఇరాన్ అంతర్గత పరిస్థితి సంక్లిష్టంగా మారింది. రాజ్యాంగ ప్రకారం సుప్రీం లీడర్ మరణించినపుడు నిపుణుల సభ కొత్త నాయకుడిని ఎన్నాలి. అయితే ప్రస్తుత రాజకీయ వాతావరణంలో విప్లవ సంరక్షణ దళాల ప్రభావం ఎంతవరకు ఉంటుందన్నది కీలకం. ఖమేనీ వారసుడిగా ఎవరు వస్తారన్న ప్రశ్న దేశీయ రాజకీయ సమీకరణలను ప్రభావితం చేస్తోంది. సంస్కరణ వాదులు, కఠిన వాదులు, సైనిక వర్గాలు——మూడు ధ్రువాలు కొత్త సమీకరణలకు దారితీయవచ్చు. తక్షణ కాలంలో అధికార పోరు తీవ్రతరమయ్యే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

సైనిక పరంగా కూడా పరిణామాలు ఆందోళనకరంగా ఉన్నాయి. ఇరాన్ ప్రత్యుత్తరంగా కొన్ని బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్టు సమాచారం. ఇజ్రాయెల్ నగరాల్లో గగనతల హెచ్చరికలు మోగినట్లు వార్తలు వెలువడ్డాయి. గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలు అత్యున్నత అప్రమత్తత లోకి వెళ్లాయి. చమురు సరఫరా మార్గాలైన హోర్ముజ్ సముద్ర సంధి వద్ద రవాణా కుదుపు ఎదుర్కొంది. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు ఒక్కరోజులోనే 8 నుంచి 10 శాతం వరకు ఎగిసినట్లు ఆర్థిక వర్గాలు తెలిపాయి. బంగారం ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. ఈ పరిణామాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపే సూచనలు కనిపిస్తున్నాయి.

సామాజికంగా ఇరాన్‌లో మిశ్రమ స్పందనలు దర్శనమిచ్చాయి. అధికార అనుచరులు భారీ సంతాప సభలు నిర్వహించారు. మరోవైపు కొంతమంది యువత వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమైందన్న వార్తలు వెలువడ్డాయి. గత కొన్ని సంవత్సరాల్లో మహిళా హక్కులు, జీవనోపాధి సమస్యలపై జరిగిన నిరసనలు ఇంకా ప్రజల మనసుల్లో మిగిలే ఉన్నాయి. ఈ నేపథ్యంలో నాయకత్వ మార్పు దేశీయ సంస్కరణలకు దారితీస్తుందా లేదా కఠిన నియంత్రణ మరింత పెరుగుతుందా అన్నది చూడాల్సి ఉంది.

ప్రాంతీయ శక్తి సమీకరణ పరంగా ఈ సంఘటన ఒక మలుపు. లెబనాన్ లోని హిజ్బుల్లా, యెమెన్‌లోని హూతీ బలగాలు, ఇరాక్‌లోని శియా మిలీషియా గుంపులు——ఇవి ఇరాన్‌తో అనుబంధం కలిగినవిగా పాశ్చాత్య దేశాలు పేర్కొంటాయి. వీటి భవిష్యత్తు వ్యూహం ఏ దిశగా సాగుతుందన్నది మధ్యప్రాచ్య భద్రతకు కీలకం. ఒకవేళ విస్తృత ప్రాంతీయ యుద్ధం చెలరేగితే దాని ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా కనిపించే అవకాశం ఉంది.
ఈ సంఘటనను చారిత్రక దృష్టితో పరిశీలిస్తే, ఒక వ్యక్తి మరణం మాత్రమే కాదు; ఒక వ్యవస్థ, ఒక సిద్ధాంత పంథా, ఒక ప్రాంతీయ వ్యూహం కొత్త దశలోకి ప్రవేశించడమని చెప్పాలి. ఖమేనీ నాయకత్వంలో ఇరాన్ అమెరికా–ఇజ్రాయెల్ వ్యతిరేక ధోరణిని తన రాజకీయ మూల సూత్రంగా నిర్మించింది. ఇప్పుడు ఆ ధోరణి కొనసాగుతుందా, లేక అంతర్గత పునర్విమర్శకు దారితీస్తుందా అన్నది ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది.
భారతదేశం వంటి దేశాలకు కూడా ఈ పరిణామం ప్రాధాన్యం కలిగినదే. ఇరాన్‌తో ఇంధన, వాణిజ్య, వ్యూహాత్మక సంబంధాలు ఉన్న నేపథ్యంలో ప్రాంతీయ స్థిరత్వం కీలకం. చమురు ధరల పెరుగుదల భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపవచ్చు. అలాగే మధ్యప్రాచ్యంలో పనిచేస్తున్న లక్షలాది భారతీయుల భద్రత కూడా ప్రధాన అంశం.

మొత్తంగా చూస్తే, ఫిబ్రవరి 28 దాడులు మరియు ఖమేనీ మరణం మధ్య ప్రాచ్య చరిత్రలో ఒక కీలక ఘట్టంగా నిలుస్తాయి. సైనిక దాడి ద్వారా ఒక దేశ అత్యున్నత నాయకుడి మరణం చోటుచేసుకోవడం అరుదైన విషయం. దీని ప్రభావాలు తక్షణంగా మాత్రమే కాక, దీర్ఘకాలం లోనూ అనేక రాజకీయ, ఆర్థిక, సామాజిక మార్పులకు దారి తీయవచ్చు. ప్రపంచ శక్తులు ఇప్పటికైనా సంయమనంతో వ్యవహరించి, విస్తృత యుద్ధాన్ని నివారించేందుకు దౌత్య మార్గాలను అన్వేషిస్తాయా అన్నది సమీప భవిష్యత్తు నిర్ణయిస్తుంది. మధ్యప్రాచ్య ఆకాశంలో మెరుస్తున్న ఈ అగ్నికీలలు శాంతి దీపాలుగా మారుతాయా, లేక మరింత విధ్వంసానికి దారి తీస్తాయా అన్నది ప్రపంచ సమాజం ఎదురు చూస్తున్న ప్రశ్న.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...9440595494

# భారత కోకిల సరోజినీ దేవి

## మార్చి 2 సరోజినీ దేవి వర్ధంతి



దేశం బానిసత్వ, నియంతృత్వ సంకెళ్ళ నుంచీ విముక్తి పొంది స్వతంత్ర్య స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలతో జీవించాలన్న మహత్తర ఆశయం ఉన్నవారు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయారు. అటువంటి వాటిలో పురుషులే కాక, ఏ రంగంలోనూ, తీసిపోరని నిరూపించిన వీరమహిళలు మన దేశంలో చాలా మంది పుట్టారు. అటువంటి వారిలో శ్రీమతి సరోజినీ నాయుడు కూడా ఒకరు. భారత కోకిలగా ప్రసిద్ధి చెందిన కవయిత్రి . సరోజినీ దేవి 1925డిసెంబరులో కానుపూరులో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు తొలి మహిళా అధ్యక్షురాలు, స్వతంత్ర భారతదేశపు తొలి మహిళా గవర్నరు కూడా.
బెంగాలీయుల ఆడపడుచు, తెలుగు వారి కోడలు.. సరోజినీ పన్నెండో ఏట మద్రాస్ యూనివర్సిటీ మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్రథమురాలిగా నిలిచి పలువురి ప్రశంసలందుకుంది. 13సంవత్సరంలోనే ది లేడి ఆఫ్ ద లేక్ పేరున 1300 పంక్తుల కవితను ఆరు రోజుల్లో రాసింది. సరోజినీ దేవి చటోపాధ్యాయ హైదరాబాదులో శ్రీమతి సరోజినీ నాయుడు అఘోరనాథ్ ఛటోపాధ్యాయ, వరద సుందరీ దంపతులకు 1879 ఫిబ్రవరి 13న వారి ప్రథమ సంతానంగా ఒక బెంగాలీ బ్రాహ్మణ కుటుంబములో జన్మించింది. తండ్రి అఘోరనాథ్ చటోపాధ్యాయ తూర్పు బెంగాల్ కు చెందిన గొప్పవిద్యావేత్త, డా.ఆఫ్ సైన్స్ డిగ్రీని పొందిన మొదటి భారతీయుడు. నిజాం కాలేజీ స్థాపకుడు, శాస్త్రవేత్త, తత్వవేత్త. తల్లి భువన సుందరి దేవి ఒక కవయిత్రి.
చిన్నతనం నుంచీ ఆమెకు ఇంగ్లీషు భాషమీద చాలా మక్కువ ఉండేది. ఇంగ్లీషు మాట్లాడాలని ఆమె ఎంతగానో ప్రయత్నిస్తూండేది. ఆ పట్టుదలా, ధ్యేయాలతోనే ఇంగ్లీషు భాషను ఎంతో శ్రద్ధగా అభ్యసించింది. సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్ లో చదువుకుంది. పదకొండో సంవత్సరం వచ్చేసరికి ఆమె అనర్గళంగా ఇంగ్లీషు మాట్లాడి అందరినీ ఆశ్చర్య చకితుల్ని చేసింది. ఆ వయసులోనే ఇంగ్లీషులో రచనలు ఆరంభించింది. ఆమె పన్నెండవ ఏట మదరాసు విశ్వవిద్యాలయం మెట్రిక్యులేషన్ పూర్తి చేయగలిగిందంటే ఆమె చురుకైన తెలివితేటలూ, విద్య యందు ఆమెకు గల భక్తి భావం మనం అర్థం చేసుకోవచ్చు.
సరోజినీ పదమూడవ యేట చాలా పెద్ద రచన రచించింది. దానిపేరు సరోవరరాణి (Lady of Lake). అది పదమూడు వందల పంక్తులతో నిండిన అతి చక్కని రచన. తాను చెప్పదలచుకున్న విషయము ఇతరుల హృదయాలకు హత్తుకుని ఆలోచింపజేసే విధంగా కమ్మని శైలిలో చిన్న తనం నాడే రచనలు ప్రారంభించిన ఆమెలోని ప్రత్యేకతలు గ్రహించిన నిజాం నవాబు ఆమె యందు గల అభిమానంతో ఆమెను విదేశాలకు పంపాలని నిర్ణయించుకుని, ఆమె వివిధ శాస్త్రాలలో పరిశోధన చేసేందుకు ప్రోత్సాహమిస్తూ ఆమెకు ప్రతి సంవత్సరం నాలుగువేల రెండు వందల రూపాయలు విద్యార్థి వేతనంగా ఇచ్చేందుకు కూడా అంగీక రించాడు. సరోజిని కవితలని చదివి, మెట్రిక్యులేషన్లో మొదటి స్థానాన్ని తెచ్చుకున్న ఆమె ప్రతిభని గుర్తించిన హైద్రాబాద్ నిజామ్ ప్రభువు విదేశాల్లో చదువుకి ఉపకార వేతనం ఇచ్చారు. కానీ అనారోగ్య కారణంగా రెండు సంవత్సరాలు విశ్రాంతి తీసుకోవలసి వచ్చింది. ఆ రెండు సంవత్సరాలు పుస్తక పఠనంలోనే గడిపి అపారమైన జ్ఞానాన్ని సముపార్జించారు.ఆ కాలంలోనే పదహారేళ్ళ వయసులో సరోజినీ పై చదువులకు లండన్ ప్రయాణమై వెళ్ళారు.
లండన్లోనే ప్రముఖ కవులైన ఎడ్మండ్ గాస్, ఆర్థర్ సైమన్ల పరిచయం కలిగింది. ప్రథమ కవితా సంకలనం "గోల్డెన్ త్రెష్ హోల్డ్"లో మూడు ప్రక్రియలూ ఉన్నాయి. ఆ సంకలనం రూపొందడానికి ఆర్థర్ సైమన్ ముఖ్య కారకులు. ఆర్థర్ సైమన్ ప్రోత్సాహంతో మొదటి కవితా సంకలనం వెలువడింది. 1915 వ సంవత్సరం బొంబాయిలో జరిగిన కాంగ్రెస్ మహాసభ లకూ, 1916 లో జరిగిన లక్నో కాంగ్రెస్ సభలలో ఆమె పాల్గొనటం జరిగింది. ఆనాటి కాంగ్రెస్ భావాలు చాలా ఆదర్శంగా ఉండేవి. సరోజినీనాయుడు భారత దేశములో గల ముఖ్యమైన, నగర, పట్టణాలు తిరుగుతూ స్వాతంత్ర్యోద్యమ ఉపన్యాసాలిచ్చి, ప్రజలతో భాష విప్లవము వచ్చేందుకు కారకురాలయినది.
సరోజినీ నాయుడు1930లో ఉప్పు సత్యాగ్రహంలో మహాత్మాగాంధీతో పాటు పాల్గొన్నది. ఆమె మద్రాసులో చదువుకున్నది. చదువు పూర్తయిన తర్వాత 19 సంవత్సరాల వయసులో ఆయనను కులాంతర వివాహము చేసుకున్నది. కులాంతర వివాహములకు సమాజము చాలా వ్యతిరేకముగా ఉన్న ఆ రోజుల్లో సరోజిని గోవిందరాజులు నాయుడును చట్టము ప్రకారము 1898 డిసెంబర్ 2న మద్రాసులో పెళ్ళి చేసుకున్నది. ఈ వివాహాన్ని కందుకూరి వీరేశలింగం పంతులు జరిపించారు. నాయుడు దంపతులకు నలుగురు పిల్లలు కలిగారు: జయసూర్య, పద్మజ, రణధీర, లీలామణి. ఆమె మొదటి1905లొ కవిత్వం గోల్డెన్ త్రెషోల్డ్ ఇంగ్లీషులో కవిత్వం రాసింది. నైటింగేల్ ఆఫ్ ఇండియాగా ప్రపంచపు ప్రఖ్యాత గడించింది. తర్వాత ది బర్డ్ ఆఫ్ టైం, ది బ్రోకెన్ వింగ్, పాలంక్విన్ బేరర్స్ ఆమె కవితల్లో కొన్ని. జాన పద గేయాల్లో అత్యంత ప్రాముఖ్యమైన "పాలంకీన్ బియరర్స్" ఉంది.
కవికోకిల కవితలలో గేయాలు, గీతాలు, పద్యాలు ఉన్నాయి. పురోగతినీ, స్వచ్ఛమైన స్వేచ్ఛా, స్వాతంత్ర్య జీవితాలను వాంఛించిన పురుష కవి రవీంద్రనాథ్ ఠాగూర్ మాదిరిగా స్త్రీయై ఉండి కూడా జాతి విమోచనానికి శాయశక్తులా అహోరాత్రులు కృషి చేసిన త్యాగ పూరిత కవయిత్రి శ్రీమతి సరోజినీనాయుడనటంలో యే మాత్రము సందేహం లేదు. 1908లో మూసీనదికి వరదలు సంభవించిన సమయంలో చేపట్టిన సేవాకార్యక్రమానికి బ్రిటీష్ ప్రభుత్వం "కైజార్ ఎ హిందూ" స్వర్ణ పతకాన్ని బహుకరించింది. భారతీయ ప్రతినిధిగా 1931 వ సంవత్సరంలో లండన్ రౌండ్ టేబిల్ కాన్ఫరెన్స్ కు వెళ్ళింది. క్విట్ ఇండియా ఉద్యమంలో 1942 లో బ్రిటిష్ ప్రభుత్వాన్నెదిరించి ఎన్నో రకాలుగా స్వాతంత్ర్య పోరాటం సాగించిందామె. అందుకు ఫలితంగా అరెస్టు చేయబడి, దాదాపు 1945 వరకు దుర్భర కారాగారవాస జీవితం నవ్వుతూ అనుభవించింది. తండ్రి మరణాంతరం రచించిన విషాద కవితలు ఈమెకు కైసర్–ఇ–హింద్' బంగారు పతాకాన్ని సాధించి పెట్టింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో అతిపెద్ద అప్పటి రాష్ట్రం ఉత్తరప్రదేశ్ కు గవర్నరుగా నియమించ బడింది. హైదరాబాదులో తాను నివసించిన ఇంటికి తన మొదట కవితా సంకలనం పేరునే స్వర్ణ ప్రాంగణంగా" ఎన్నుకొన్నది.
ఆమె 1949 మార్చి 2న లక్నోలో మరణించినది. ఈమె జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం 1964 ఫిబ్రవరి 13న ఆమె చిత్రంతో ఒక తపాలబిళ్ళను విడుదల చేసింది. ఆమెపై అభిమానంతో హైదరాబాదులో సికింద్రాబాద్ లో ఒక వీధికి సరోజినీ దేవి రోడ్డు' అని నామకరణం చేసారు. ఈమె పేరున హైదరాబాదులో సరోజినీ కంటి ఆసుపత్రి'ని కూడా స్థాపించారు.

# ఫ్రిజ్.. మట్టి కుండ నీరు..

## ఆరోగ్యానికి ఏది నిజమైన అమృతం..?

**వేసవి కాలం మొదలైందంటే చాలు.. భానుడి భగభగలకు తట్టుకోలేక అందరం చల్లటి నీటి కోసం వెతుకుతాం. ఈ క్రమంలో చాలామంది ఫ్రిజ్‌లో ఉంచిన ఐస్ వాటర్ తాగడానికి మొగ్గు చూపుతారు. అయితే ఫ్రిజ్ నీరు తాత్కాలికంగా ఉపశమనాన్ని ఇచ్చినప్పటికీ.. అది గొంతు నొప్పి, ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. మన పూర్వీకులు అనుసరించిన మట్టి కుండ పద్ధతే వేసవికి అత్యంత సురక్షితమైన, ఆరోగ్యకరమైన మార్గమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.**



**మట్టి కుండ నీటిని తాగడం వల్ల కలిగే ఆ అద్భుత ప్రయోజనాలు:**

సహజమైన ప్యూరిఫైయర్

మట్టి కుండ కేవలం నీటిని చల్లబరచడమే కాదు.. సహజంగా శుద్ధి చేస్తుంది. మట్టిలో ఉండే పోషకాలు నీటిలోని మలినాలను తొలగించి, శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతాయి. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

కడుపు సమస్యలకు చెక్

మనం తినే ఆహారం వల్ల శరీరంలో అసిడిటీ పెరుగుతుంది. మట్టి సహజంగా ఆల్కలైన్ గుణాన్ని కలిగి ఉంటుంది. మట్టి కుండలోని నీరు తాగడం వల్ల శరీరంలోని జూ౦ స్థాయి సమతుల్యంగా ఉంటుంది. దీనివల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు, మలబద్ధకం, అసిడిటీ వంటి సమస్యలు దూరమవుతాయి.

జీవక్రియను పెంచుతుంది

ప్లాస్టిక్ బాటిల్స్ లేదా ఫ్రిజ్ నీటిలో కెమికల్స్ ఉండే అవకాశం ఉంటుంది. కానీ మట్టి కుండ నీటిలో ఎటువంటి రసాయనాలు ఉండవు. ఈ నీటిలోని ఖనిజాలు జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా శరీర జీవక్రియను వేగవంతం చేస్తాయి.

వడదెబ్బ నుండి రక్షణ

వేసవిలో తీవ్రమైన వేడి వల్ల శరీరం త్వరగా డీహైడ్రేషన్‌కు గురవుతుంది. మట్టి కుండ నీటిలో ఉండే పోషకాలు, ఖనిజాలు



శరీరాన్ని త్వరగా రీహైడ్రేట్ చేయడంలో సహాయపడతాయి. తద్వారా వడదెబ్బతగలకుండా రక్షిస్తాయి.

గొంతుకు సురక్షితం

ఫ్రిజ్ నీరు తాగితే గొంతు నొప్పి లేదా జలుబు చేసే అవకాశం ఉంది. కానీ మట్టి కుండ నీరు గొంతుకు చాలా మెత్తగా ఉంటుంది. శ్వాసకోస ఇబ్బందులు ఉన్నవారికి కూడా ఈ నీరు ఎంతో మేలు చేస్తుంది.

ఈ వేసవిలో కృత్రిమమైన చల్లదనం కంటే, ప్రకృతి సిద్ధమైన మట్టి కుండ నీటిని ఎంచుకోండి. ఇది కేవలం దాహాన్ని తీర్చడమే కాదు, మీ శరీరానికి అవసరమైన ఖనిజాలను అందించి మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.



# ఈ మొక్క కనిపిస్తే అస్సలు వదలొద్దు..! ఎందుకంటే..?

మన ఇంటి చుట్టూ సాధారణంగా పెరిగే కుప్పింటాకు మొక్క, దీనిని ప్రాంతాన్ని బట్టి హరిత మంజరి లేదా మురిపిండి అని కూడా పిలుస్తారు. అపారమైన ఔషధ గుణాలు కలిగిన ఒక అద్భుత వనమూలిక. యూఫోర్బియేసి కుటుంబానికి చెందిన ఈ మొక్క శాస్త్రీయ నామం అకాలిఫా ఇండికా. ఆంగ్లంలో దీనిని ఇండియన్ అకాలిఫా, ఇండియన్ మెర్క్యురి, ఇండియన్ కాఫర్ లీఫ్ లేదా ఇండియన్ నేటిల్ అని కూడా వ్యవహరిస్తారు. దీని ప్రత్యేకత కప్పాకారంలో ఉండే పుష్పగుచ్ఛం. ఈ మొక్కను పూర్వం నుంచి భారతీయ సంప్రదాయ వైద్యంలో, తమిళుల సిద్ధ వైద్యంలో ఉపయోగిస్తున్నారు. అంతేకాకుండా, పశ్చిమ తూర్పు ఆఫ్రికాలో కూడా ఇది ఒక గొప్ప ఔషధిగా ప్రసిద్ధి చెందింది. ఈ ఆధునిక కాలంలో కూడా వైద్యులు దీనిని వాడమని సిఫార్సు చేయడం కుప్పింటాకు గొప్పతనాన్ని చాటుతుంది.

ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు:

**కండరాల నొప్పులు:** కుప్పింటాకు తాజా ఆకులను శుభ్రం చేసి రసం తీయాలి. ఈ రసానికి సమానంగా నువ్వుల నూనె కలిపి నీరు ఆవిరి అయ్యే వరకు సన్నటి మంటపై మరిగించి నిల్వ చేసుకోవాలి. కండరాల నొప్పి ఉన్నప్పుడు ఈ నూనెను గోరువెచ్చగా చేసి నొప్పి ఉన్న ప్రదేశంలో రాస్తే ఉపశమనం లభిస్తుంది.

**తలనొప్పి:** అధిక ఒత్తిడి లేదా ఇతర కారణాల వల్ల వచ్చే తలనొప్పికి, ఈ మొక్క రసాన్ని నుదిటికి రాసి కొంతసేపు విశ్రాంతి తీసుకుంటే తగ్గుతుంది.

**చర్మ సౌందర్యం:** పూర్వం నుంచి చర్మ సౌందర్యానికి ఈ మొక్కను ఉపయోగించేవారు. ఆకులను మెత్తగా పేస్ట్ చేసి పసుపు కలిపి ముఖానికి అప్లై చేసి పావుగంట తర్వాత చల్లటి నీటితో కడుక్కుంటే ముఖం తెల్లగా, కాంతివంతంగా మారుతుంది. ఇది మొటిమలు, నల్లటి మచ్చలను తగ్గించి, అవాంఛిత రోమాలను కూడా తొలగించడంలో సహాయపడుతుంది.

**జీర్ణ, శ్వాసకోశ సమస్యలు:** విరోచనం సాఫీగా అవ్వడానికి, శ్వాసకోశ సమస్యలు, కఫం తగ్గించడానికి దీని తాజా ఆకులను రాత్రి గ్లాసు నీటిలో వేసి ఉదయం వడకట్టుకుని



రెండు స్పూన్ల మోతాదుగా తాగాలి. అధికంగా తీసుకోకూడదు, వాంతులు అయ్యే అవకాశం ఉంది.

**దంత ఆరోగ్యానికి:** కుప్పింటాకు వేరుతో దంతాలు తోమితే తెల్లగా, దృఢంగా మారతాయి. ఇది చిగుళ్ల నుండి రక్తం కారడాన్ని ఆపి, చిగుళ్లను గట్టిపరుస్తుంది. ఈ ప్రక్రియ సమస్త దంత సమస్యలను నివారిస్తుంది. ఆకుల రసంలో ఉప్పు కలిపి తోమినా ఇదే ప్రయోజనం.

**యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు:** కుప్పింటాకు యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ ధర్మాలను కలిగి ఉంటుంది. ఇది చర్మ వ్యాధులకు దివ్యౌషధంలా పనిచేస్తుంది. ఆకు పసరులో నిమ్మరసం కలిపి గజ్జి, తామర, దురదలపై రాస్తే తగ్గుతాయి.

**విష కీటకాల కాటు:** పాముకాటు, తేలుకాటు, కాళ్ళజెర్రి కాటు లేదా కందిరీగ కరిచిన చోట కుప్పింటాకులను ముద్దగా నూరి కాటు ప్రదేశంలో కడితే విషం విరిగిపోతుంది.

మొలల సమస్య: ఈ ఆకులను సేకరించి ఎండించి పొడి చేసుకోవాలి. దీనికి సమానంగా తులసి ఆకుల పొడి కలిపి నిల్వ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మూడు వేళ్లతో తీసుకుంటే ఎంత వస్తుందో, అంత మోతాదులో రెండుసార్లు నెయ్యి కలిపి తీసుకుంటే మొలల సమస్య తగ్గుతుంది.

**పొట్ట ఇన్ఫెక్షన్లు, నులిపురుగులు:** పొట్ట సంబంధిత ఇన్ఫెక్షన్లు ఉంటే, ఆకులను మరియు చిన్న ఉల్లిపాయ రెబ్బలను కలిపి పేస్ట్ చేసి, అన్నంతో కలిపి తింటే తగ్గుతాయి. ఆకులతో కూర వండుకొని మితంగా తింటే కడుపులోని నులిపురుగులు పోతాయి.

**పిప్పి పన్ను:** పిప్పి పన్నుతో బాధపడేవారు వీటి ఆకులను నలిపి పిప్పిపన్ను ప్రదేశంలో పెడితే క్రిమి నశించి బాధ తగ్గుతుంది.

గోరుచుట్టు: కుప్పింటాకులకు పసుపు కలిపి ముద్దగా నూరి గోరుచుట్టుపై వేసి కట్టుకడితే నయమవుతుంది.



**చుండ్రు:** ఈ ఆకుల రసంలో వేపాకుల రసం సమంగా కలిపి తలపై అప్లై చేసి అరగంట తర్వాత తలస్నానం చేస్తే చుండ్రు సమస్య తగ్గుతుంది.

**జలుబు, దగ్గు:** గుప్పెడు కుప్పింటాకులను శుభ్రం చేసి గ్లాసు నీటిలో వేసి సగం అయ్యేవరకు మరిగించాలి. చల్లారాక ఈ నీటిని పావు కప్పు మోతాదుగా తాగితే జలుబు, దగ్గు తగ్గుతాయి.

**నల్ల మచ్చలు, కీళ్లనొప్పులు:** మోచేతి నలుపులు, కంటికింద నల్లటి వలయాలు, చంకలలో నలుపులు ఉన్నచోట ఈ మొక్క ఆకుల రసంలో నిమ్మరసం కలిపి రాస్తే నలుపులు పోతాయి. ఆకుల రసంలో ఉప్పు కలిపి కీళ్లనొప్పి ప్రదేశంలో రాస్తుంటే నొప్పి తగ్గుతుంది.

**గాయాలు, చర్మపు మంట:** గాయాలు, పుండ్లపై ఈ ఆకుల రసాన్ని పిండితే త్వరగా తగ్గుతాయి. చర్మం మంటగా ఉన్నప్పుడు, వేడి కురుపులు, పురుగులు కుట్టిన ప్రదేశంలో తాజా ఆకుల పేస్ట్‌ను అప్లై చేస్తే ఉపశమనం లభిస్తుంది.

### వందరోగాలకు అడవి
# దొండకాయ చెక్

కావాల్సిన పదార్థాలు : పావుకిలో అడవి దొండకాయలు , 2 ఉల్లిపాయలు, 5 పచ్చిమిర్చి, వెల్లుల్లి రెబ్బలు, అర టీ స్పూన్ జీలకర్ర, అర టీ స్పూన్ ధనియాల పొడి, అర టీ స్పూన్ ఉప్పు, రెండు టేబుల్ స్పూన్స్ కారం, రెండు టేబుల్ స్పూన్స్ నూనెను తీసుకోండి.

ముందుగా స్టవ్ వెలిగించి పాన్ పెట్టి దానిలో ఆయిల్ వేసి అది వేడయ్యాక దానిలో పోపు గింజలు, ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి వేసి బాగా వేయించుకోవాలి.

ఆ తర్వాత అడవి దొండకాయలు ముక్కలు, అర టీ స్పూన్ పసుపు, రుచికి తగినంత ఉప్పు ను వేసి మిక్స్ అయ్యేలా కలుపుకుని స్టవ్ మీదే ఉంచండి.

ఇపుడు రోటీలో ధనియాలు, వెల్లుల్లి వేసి కచ్చా పచ్చాగా దంచుకోవాలి. ఆ తర్వాత జీలకర్ర కూడా పొడిలాగా చేసుకోండి. ఇప్పుడు తాలింపు పెట్టడానికి స్టవ్ వెలిగించి పాన్ లో ఆయిల్ వేసి దానిలో ఆవాలు, నాలుగు ఎండుమిర్చి తో దొండకాయల మిశ్రమం



కూడా వేసి 10 నిముషాల పాటు మగ్గనివ్వండి.

అంతే, వేడి వేడి అడవి దొండకాయల కూర రెడీ. వేడి వేడి అన్నంలో తింటే తినే కొద్దీ తినాలనిపిస్తుంది. మీరు ఇంట్లో ఒకసారి ట్రై చేసి తినండి.

### ఖర్జూరాలను ఈ టైమ్‌లో
# తింటున్నారా..?
### ఏం జరుగుతుందో తెలిస్తే మళ్లీ ఆ తప్పు చెయ్యరు..

**ఖర్జూరం.. ఇది కేవలం డ్రై ఫ్రూట్ మాత్రమే కాదు, ఇదొక అద్భుతమైన సూపర్ ఫుడ్..ఎన్నో రకాల విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉండే ఖర్జూరాన్ని మనం రోజూ తింటుంటాం. కానీ ఖర్జూరాలను సరైన సమయంలో తింటేనే వాటి పూర్తి ప్రయోజనాలు శరీరానికి అందుతాయని మీకు తెలుసా? ఖర్జూరం తినడానికి అత్యుత్తమ టైమ్, వాటి వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో చూద్దాం.**

ఖర్జూరం తినడానికి సరైన సమయాలు ఇవే

**ఉదయం ఖాళీ కడుపుతో..**

ఉదయం పూట ఖాళీ కడుపుతో ఖర్జూరం తినడం అత్యంత ప్రయోజనకరం. ఇది శరీరానికి వెంటనే గ్లూకోజ్‌ను అందించి, రోజంతా మిమ్మల్ని శక్తివంతంగా ఉంచుతుంది. అలాగే ఇందులో ఉండే అధిక ఫైబర్ మలబద్ధకం నుండి ఉపశమనం కలిగించి, ప్రేగులను శుభ్రపరుస్తుంది. హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో ఇది బాగా సహాయపడుతుంది.

**వ్యాయామానికి ముందు**

మీరు జిమ్‌కు లేదా వ్యాయామం చేయడానికి వెళ్లే ముందు 30-60 నిమిషాల ముందు 2-3 ఖర్జూరాలు తినండి. ఇవి శరీరానికి నెమ్మదిగా శక్తిని విడుదల చేసి, మీరు త్వరగా అలసిపోకుండా కాపాడతాయి.

**సాయంత్రం స్నాక్స్‌గా:**

సాయంత్రం వేళలో టీ, బిస్కెట్లకు బదులుగా ఖర్జూరం తినడం మంచిది. ఇది ఆకలిని నియంత్రించి, రాత్రి భోజనం వరకు కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది.

**రాత్రి నిద్రపోయే ముందు:**

ఖర్జూరాన్ని పాలలో మరిగించి తాగడం వల్ల మంచి నిద్ర పడుతుంది. ఇది శారీరక బలహీనతను తొలగించి, నాడీ వ్యవస్థను ప్రశాంతపరుస్తుంది.



**ఖర్జూరాల వల్ల కలిగే ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు**

- ఖర్జూరాలలోని గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ అలసటను తగ్గించి, తక్షణ శక్తిని అందిస్తాయి.
- ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీవక్రియ మెరుగుపడి, కడుపు శుభ్రంగా ఉంటుంది.
- సెలీనియం, మాంగనీస్, రాగి మరియు మెగ్నీషియం వంటి ఖనిజాలు ఎముకలను దృఢంగా మార్చి, ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధుల నుండి రక్షిస్తాయి.
- ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించి, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.
- ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల హిమోగ్లోబిన్ లోపాన్ని (రక్తహీనత) తొలగిస్తుంది.
- విటమిన్లు సి, డి చర్మ సౌందర్యాన్ని పెంచి, వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తాయి.
- ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రతిరోజూ ఖర్జూరాలను మీ ఆహారంలో చేర్చుకోండి, కానీ సరైన సమయంలో తినడం మర్చిపోకండి!



### రూ.20 వేలతో స్టార్ట్ చేసే బిజినెస్..
# కళ్లు చెదిరే ఆదాయం!
### మహిళల కోసం స్పెషల్

తక్కువ పెట్టుబడితో స్వయం ఉపాధి ప్రారంభించాలని భావిస్తున్న యువతలో బొటిక్ బిజినెస్ పై ఆసక్తి పెరుగుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం సుమారు రూ.20 వేల పెట్టుబడితో చిన్న స్థాయిలో బొటిక్‌ను ప్రారంభించడం సాధ్యమే కానీ సరైన ప్రణాళిక తప్పనిసరి.

ప్రారంభ దశలో పెద్ద షాప్ అవసరం లేకుండా ఇంటి నుంచే లేదా ఆన్‌లైన్ ద్వారా బిజినెస్‌ను మొదలుపెట్టడం ఉత్తమ మార్గంగా సూచిస్తున్నారు. ఈ మొత్తంతో ప్రధానంగా రెడీమేడ్ డ్రెస్సులు, చుడీదార్ మెటీరియల్, బ్లౌజ్ పీసులు లేదా కిడ్స్ వేర్ వంటి వేగంగా తిరిగే స్టాక్‌ను కొనుగోలు చేయవచ్చు. అదనంగా, సోషల్ మీడియా మార్కెటింగ్ కోసం కొంత మొత్తం కేటాయిస్తే కస్టమర్లను త్వరగా ఆకర్షించే అవకాశం ఉంటుంది. లాభాల విషయానికి వస్తే చిన్న బొటిక్‌లలో సాధారణంగా ఒక్కో డ్రెస్సుపై 20 శాతం నుండి 40 శాతం వరకు మార్జిన్ వచ్చే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. రోజుకు 5-10 ఆర్డర్లు వచ్చినా నెలకు రూ.15,000 నుంచి రూ.30,000 వరకు గ్రాస్ ఆదాయం పొందే అవకాశముంది. అయితే ఇది పూర్తిగా ప్రొడక్ట్ సెలక్షన్, కస్టమర్ నెట్‌వర్క్, మార్కెటింగ్‌పై ఆధారపడి ఉంటుంది.



అయితే కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. ఫ్యాషన్ ట్రెండ్‌లు వేగంగా మారడం, స్టాక్ నిల్వ అవడం, కస్టమర్ రిటర్న్లు వంటి అంశాలు లాభాలను ప్రభావితం చేయవచ్చు. కాబట్టి ప్రారంభంలో తక్కువ స్టాక్‌తో మొదలుపెట్టి, డిమాండ్‌ను గమనిస్తూ వ్యాపారం విస్తరించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. మొత్తంగా చూస్తే సరైన ప్రణాళిక, సోషల్ మీడియా వినియోగం, కస్టమర్ సర్వీస్‌పై దృష్టి పెట్టితే రూ.20 వేల పెట్టుబడితో బొటిక్ బిజినెస్ మంచి స్వయం ఉపాధి అవకాశంగా మారే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

## బంగారం ధరలకు రెక్కలు..
## రూ.1.73 లక్షలు దాటిన పది గ్రాముల పసిడి..




ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల ప్రభావంతో బంగారం ధరలకు రెక్కలు వచ్చాయి. శనివారం నుంచి భారీ పెరుగుదలను నమోదు చేస్తున్నాయి. యుద్ధం కారణంగా పది గ్రాముల బంగారం ధర మళ్లీ రూ.2 లక్షలు దాటే అవకాశముందని అంచనాలు వెలువడుతున్నాయి. రానున్న కొద్ది రోజుల్లో బంగారం ధర రూ.2 లక్షలకు, వెండి ధర రూ.4 లక్షలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ రోజు (మార్చి 1న) ఉదయం 11:30 గంటల సమయంలో హైదారాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,73,080కు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.4,300కు పైగా పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,58,650 దగ్గర ఉంది (శ్రీఅజవ ప్రశీశ్రీం తీఫ్వం). నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.4000 పెరిగింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.1,73,230కి చేరుకోగా, 22 క్యారెట్ల 10



గ్రాముల గోల్డ్ ధర రూ.1,58,800కి చేరుకుంది. మరోవైపు వెండి ధర మళ్లీ మూడు లక్షల మార్క్‌ను దాటేసింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.3.25 లక్షలుగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.95 లక్షలుగా ఉంది.

# వెండి ధరలపై వార్ ఎఫెక్ట్..!
### రేపు పరిస్థితి ఎలా ఉండనుందంటే..?

మధ్యప్రాచ్యంలో తాజా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ప్రపంచ మార్కెట్లను కుదిపేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారులు మళ్లీ సురక్షిత ఆస్తుల వైపు పరుగులు తీస్తుండగా, బంగారం ఇప్పటికే మొదటి స్పందన చూపింది.

ఇప్పుడు అందరి దృష్టి వెండిపై పడింది. సోమవారం భారతీయ ఎక్స్ఛేంజీలు తెరుచుకున్నప్పుడు వెండి ధరలు పెరుగుతాయా అన్నది కీలక ప్రశ్నగా మారింది. సాంప్రదాయ మార్కెట్లు మూసివున్న సమయంలో కూడా సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 24/7 ట్రేడింగ్ కలిగిన టెథర్ గోల్డ్ దాదాపు 4 శాతం పెరగడం పెట్టుబడిదారుల భయాన్ని సూచిస్తోంది.



సాధారణంగా భౌగోళిక సంక్షోభాల్లో ముందుగా బంగారం స్పందించినా, ఊపు పెరిగిన తర్వాత వెండి ఎక్కువ శాతం హెచ్చుతగ్గులు చూపే చరిత్ర ఉంది. అందుకే ఈసారి కూడా వెండి లేట్ కానీ షార్ప్ మూవ్ ఇవ్వవచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. సోమవారం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ) తెరుచుకున్న వెంటనే ట్రేడర్లు మూడు అంశాలను గమనిస్తారు:

ప్రారంభ గ్యాప్ పరిమాణం (బంగారం, వెండి ఫ్యూచర్లలో)

సేఫ్ హెవెన్ కొనుగోళ్ల స్థిరత్వంభారతీయ రిటైల్ పెట్టుబడిదారులు కొనుగోలు పెంచుతారా లేదా లాభాలు బుక్ చేస్తారాఇవి వెండి ర్యాలీ కొనసాగుతుందా లేదా తాత్కాలిక స్పైక్ మాత్రమేనా అన్నది నిర్ణయిస్తాయి. ప్రస్తుతం దేశీయంగా వీజశ గోల్డ్ రూ.1,60,000 పైన స్థిరంగా ఉంది, రూ.1,63,500-1,65,000 వైపు కదిలే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. వెండి మాత్రం మరింత వేగంగా కదులుతోంది. వీజశ వెండి ఇప్పటికే రూ.2,80,000-2,85,000 శ్రేణిని తాకింది. కీలక మద్దతు స్థాయిల పైన నిలిస్తే రూ.2,90,000-2,95,000 వరకు మరింత ఎగబాకే అవకాశముందని అంచనాలు ఉన్నాయి. ఈ ఉద్రిక్తతల ప్రభావం ముడి చమురు మార్కెట్‌పైనా పడింది. సరఫరా అంతరాయాలు ఏర్పడితే బ్యారెల్‌కు 80 డాలర్ల స్థాయి పరీక్షకు వచ్చే అవకాశముందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ద్రవ్యోల్బణ ఒత్తిడిని మరింత పెంచే ప్రమాదం ఉంది. బ్రోకరేజ్ వర్గాలు ఈక్విటీ మార్కెట్లలో అస్థిరత పెరగొచ్చని చెబుతున్నాయి. కీలక మద్దతు స్థాయిలు తెగితే సూచీలు మరింత బలహీనపడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో విలువైన లోహాల్లో వోలాటిలిటీ ఎక్కువగా ఉండే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. అయితే భయంతో వెంబడించే ట్రేడింగ్ కంటే స్థాయిలను గమనిస్తూ జాగ్రత్తగా వ్యవహరించడం పెట్టుబడిదారులకు కీలకం. సోమవారం ఓపెనింగ్ వెండి దిశను నిర్ణయించే కీలక సెషన్‌గా మారే అవకాశముంది.

## అంజిరెడ్డి బస్తీలో తాగునీటి సమస్య పరిష్కారం





**కుత్బుల్లాపూర్, మార్చి 1 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనీ అంజిరెడ్డి బస్తీలో తీవ్రమైన తాగునీటి ఎద్దడి నెలకొనడంతో స్థానికులు తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని గత ప్రభుత్వ హయాంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రాలు అందజేసిన పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో అంజిరెడ్డి బస్తివాసులు ఇటీవల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ను కలిసి తమ సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన ఆయన బస్తీ ప్రజల సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెలి ఇంచార్జి మినిస్టర్ దుద్దిల శ్రీధర్ బాబు సహకారంతో (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బి) నిధులతో తాగునీటి సరఫరా కోసం కావలసిన పైప్‌లైన్‌ను మంజూరు చేయించి, ఆదివారం ఆ పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. దీంతో బస్తీ వాసుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు వికారాబాద్‌కు రాహుల్‌గాంధీ రాక



**వికారాబాద్, మార్చి 1(నినాదం):** నేడు వికారాబాద్‌కు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రానున్నారు. జిల్లాలో పర్యటించనున్నారు. అనంతగిరి హరిత రిసార్ట్‌లో గత కొన్ని రోజులుగా జరుగుతున్న తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతులు నేటితో ముగియనున్నాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సహా ఇరు రాష్ట్రాల ముఖ్య నేతలు పాల్గొంటారు. రాహుల్ రాక నేపథ్యంలో పోలీసులు పట్టణంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.

## మాదిగ అమరవీరులకు ఘననివాళి



**వికారాబాద్, మార్చి 1(నినాదం):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన అమరులకు ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఏమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘనంగా నివాళ్ళు అర్పించారు. వారి త్యాగాలను కొనియాడారు. వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో తమ విలువైన ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరుల త్యాగం వృథా పోలేదని ఈ సందర్భంగా వక్తలు అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో మాదిగలు 30 సంవత్సరాల తర్వాత వర్గీకరణ సాధించుకున్న ఈ సాధనలో మాదిగ అమరవీరుల పాత్ర చాలా కీలకమైనదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పరిగి నియోజకవర్గ ఇంచార్జీ గుట్ట కింది రవికుమార్ మాదిగ, పూడూరు మండలం, వికారాబాద్ మండలం ఇంచార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ, మాజీ సర్పంచ్ రత్నంమాదిగ, డైరెక్టర్ అంజయ్య విలేకరి రత్నం, రవీందర్ రెడ్డి చంద్రయ్య రాంచెంద్రయ్యమాదిగ,శ్రీనివాస్ నర్సింలు, దుర్గ ప్రసాద్, ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ

**హిందూ సామ్రాజ్య స్థాపనకు పాటుపడిన చక్రవర్తి**

**మరాట వీరునిగా ఔరంగజేబుతో పోరాటం**

**వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహరాజ్**

**ఆదిత్య పరాశ్రీ మహారాజ్**





**సంగారెడ్డి బ్యూరో, మార్చి 1 (నినాదం):** అఖండ భారత హిందూ సామ్రాజ్యం కోసం పోరాడిన చక్రవర్తి శివాజీ మహారాజ్ అని, హిందూ సామ్రాజ్య స్థాపనకు పాటుపడిన రాజుగా పేరుగాంచి, మరాట వీరునిగా ఔరంగజేబుతో పోరాటం చేసి అఖండ భారతావని కృషిన యోధుడు శివాజీ మహారాజ్ అని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ పీఠాధిపతులు వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహరాజ్, బిజ్వారా అంబ్రతియ దేవాలయ మహారాజ్ ఆదిత్య పరాశ్రీ మహారాజ్ అన్నారు. ఆదివారం సంగారెడ్డి కోహిర్ మండల పరిధిలోని గుజ్వాడ గ్రామంలో శ్రీ శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో శ్రీ అవధూత గిరి మహారాజ్, ఆదిపరాశ్రీ మహారాలు పాల్గొని విగ్రహావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మహారాజులు మాట్లాడుతూ మారాట మహావీరుడు శివాజీ మహారాజ్ అప్పటి మొగలాయి చక్రవర్తి ఔరంగజేబుతో పోరాటం సల్పి హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించాడని, అలాంటి వీరుని స్మరించుకోవడం అఖండ భారతావానికి ఎంతో అవసరం అన్నారు. మరాట వీరునిగా చత్రపతి శివాజీ ఎత్తిన ఖడ్గా నిధించకుండా పరాయి పాలనను పారద్రోడంలో ముందు వరుసలో ఉన్న వ్యక్తి అని పొగిడారు.

రామరాజ్య స్థాపనకు కృషిచేసి, కుల మత వర్ణ లింగ బేధం లేకుండా అందరి సమయత్వం చేసి సమ సమాజం కొరకు తన వంతు కృషిని చేయడంలో సఫలీకృతుడైనరన్నారు. అలాంటి మహనీయుల విగ్రహాలను దేశంలో ప్రతి చోట స్థాపించుకోవడం అవసరమన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ముఖ్య శ్రీ శివాజీ మహారాజ్ యొక్క ఘనతను, పోరాట పటిమను అభినందించారు. నేటి సమాజంలో అలాంటి మహనీయుడు ఎంతో అవసరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గురుజువాడ పుర ప్రముఖులు ప్రసాదిమధు శేఖర్, వీరశైవ లింగాయతి లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు నాయికోటి శివకుమార్ , వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఎం అశోక్ బాబు, జిల్లా మాజీ అధ్యక్షులు పృథ్వీరాజ్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున్, మహిళా జిల్లా అధ్యక్షురాలు పి నిర్మల, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.విరమణి, జిల్లా నాయకులు సంగన్న, గౌరీశ్వర్ సంఘ నాయకులు, కోహిర్ మండల పరిసరాల ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

**కాసాని సంతోష్ గజ్జల సంతోష్ ఆధ్వర్యంలో ధర్నా**

**మద్దతు తెలిపిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి**



**కుత్బుల్లాపూర్, మార్చి 1 (నినాదం) :** ప్రజలను విష జ్వరాల బారిన పడే దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ బాచుపల్లిలో కాసాని సంతోష్ గజ్జల సంతోష్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి మద్దతుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి హాజరై ధర్నాలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ మలేరియా వంటి ప్రమాదకరమైన విష జ్వరాలకు కారణమవుతున్న దోమలను నివారించుటకు సమగ్రమైన చర్యలు చేపట్టాలని ధర్నాలో డిమాండ్ చేశారు. చెరువులలో గుర్రపుడెక్క వంటి మొక్కలను తొలగించి కుళ్ళిన పదార్థాలను చెరువులో కల్వకుండ చర్యలు చేపట్టాలని కోరారు. చెరువులోని నీరు చెత్తాచెదారంతో కూలిపోయి చెరువుల్లోని నీరు అంతా దుర్గంధ భరితంగా మారి దోమలు అభివృద్ధి చెందుతున్నాయని వాటితో ప్రజలు అనారోగ్యాల బారిన పడి అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. బాచుపల్లి ప్రాంతంలోని చెరువులు మురుగు కాలువలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఈ ధర్నాలు ప్రభుత్వాన్ని, అధికారులకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా బిల్డర్ సెల్ కన్వీనర్జీ పద్మ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు, కార్పొరేషన్ అధ్యక్షులు ప్రసాద్ రాజు, బిక్షపతి యాదవ్, నరేంద్ర చౌదరి, రచ్చ చక్రధర్, దాసు నాగరాజు, పద్మ ప్రసాద్, జిల్లా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో వివిఐపిల పర్యటనల కోసం ట్రాఫిక్ మళ్లింపు

**ఎస్పీ స్నేహ మెహ్రా ఐపిఎస్**



**వికారాబాద్, మార్చి 1(నినాదం):** నేడు వికారాబాద్ పట్టణం లోని అనంతగిరి ప్రాంతాల్లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితర ప్రముఖులు పర్యటించనున్న నేపథ్యంలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ నిర్వహణను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ తెలిపారు. ఈ సందర్భంగా, వికారాబాద్ నుండి తాండూర్‌కు అనంతగిరి గుట్ట మార్గంగా వెళ్లే వాహనాలకు, అలాగే తాండూర్ నుండి వికారాబాద్‌కు అనంతగిరి గుట్ట మార్గంగా వచ్చే వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గలు అయినా బుగ్గ రామలింగేశ్వర స్వామి రోడ్డు, మెరినాట్స్ మీదుగా జైదుపల్లి కి వెళ్ళే రోడ్డుల ద్వారా రాకపోకలు జరపాలని ఎస్పీ తెలపారు. అదేవిధంగా,ఎస్ ఏ పి కాశాశాల లో ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థుల సౌకర్యార్థం, వారిని తీసుకురావడం తీసుకెళ్లే వాహనాల కోసం కళాశాల ప్రాంగణం బయట ప్రత్యేక పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఏలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ పోలీసుల ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ డైవర్షన్లను గమనించి పోలీస్ అధికారులకు సహకరించాలని, భద్రతా సూచనలను పాటించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్‌కు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

## కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అభినందనలు



**కాప్రా, మార్చి 1 (నినాదం) :** కాప్రా సర్కిల్ శ్రీ వాసవి శివ నగర్ కాలనీకి నూతనంగా ఎన్నికైన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షుడు నాగిళ్ల నర్సింహ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డా. కె. బాలరాజు గౌడ్, ట్రెజరర్ వై.జి. వెంకట్ గౌడ్ చర్లపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసినందుకు బొంతు శ్రీదేవి యాదవ్ కి అసోసియేషన్ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు వైస్ ప్రెసిడెంట్ నీలిమ, ఆర్గనైజిక్రెటరీ ఎం, వెంకట్ గౌడ్, జాయింట్ సెక్రటరీ ఎన్.అంజయ్య గౌడ్, కన్వీనర్ కె.యాదగిరి, ఎక్జ్యూటి మెంబర్స్ రాంచందర్ రావు, ఎం ల్ ప్రసాద్, గోవింద్ మరియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్( ఏఎంసీ డైరెక్టర్ ) నాగిళ్ల బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.సునీల్ రెడ్డి అండ్ కో చార్టెడ్ అకౌంటెంట్స్ కార్యాలయం ప్రారంభం





**కుత్బుల్లాపూర్, మార్చ్ 1 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుచిత్ర సర్కిల్ వద్ద జెన్స్ అపార్ట్మెంట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్.సునీల్ రెడ్డి అండ్ కో చార్టర్డ్ అకౌంటెంట్స్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా క్రమశిక్షణతో పనులను పూర్తి చేయాలని సూచించారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు ఎస్ సునీల్ రెడ్డి అండ్ కో కంపెనీ అకౌంటెంట్స్ వారు చేపట్టే ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి ఆదాయం పన్ను చెల్లింపుదారులకు, ప్రభుత్వానికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వ ఆదేశానుసారం విధులు నిర్వర్తించి మంచి పేరు తెచ్చుకోవాలని సునీల్ రెడ్డి అకౌంటెంట్ కార్యాలయ నిర్వాహకుడికి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి సూచించారు. ఆదాయపన్ను చెల్లిప్పుదారులకు అందుబాటులో చార్టెడ్ అకౌంట్ కార్యాలయాన్ని సుచిత్ర సర్కిల్లో ఏర్పాటు చేసినందుకు ఎస్ సునీల్ రెడ్డిని (అకౌంటెంట్) అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్ సునీల్ రెడ్డి కుటుంబ సభ్యులు భరత్ సింహారెడ్డికి శాలువా కప్పి, శ్రీ తిరుపతి వెంకటేశ్వర స్వామివారి చిత్రపటాన్ని, పుష్పగుచ్చాన్ని అందించి ఘనంగా సత్కరించారు.

# ఎమ్మెల్యేను కలిసిన పలువురు కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు

**సమస్యల పరిష్కారానికి**

**వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ**



**అల్వాల్, మార్చి 1( నినాదం):** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డిని బోయినపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి తమ తమ ప్రాంతాల సమస్యలను వినతిపత్రాల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా నాయకులు ముఖ్యంగా ఈ క్రింది సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మచ్చ బొల్లారం డివిజన్లోని ఏడు కాలనీల డ్రైనేజీ ట్రంక్ మెయిన్ సమస్య మౌలాలి వినాయక నగర్ డివిజన్లో మధ్యగల వెంకటేశ్వర నగర్ కాలనీలో డ్రైనేజీ పైపులైను విషయం. వెంకటాపురం డివిజన్ కామాజిగూడ లో విద్యుత్ దీపాలు వేయించాలని , సింగిల్ ఫేస్ నుండి త్రీఫేస్ కరెంటు సరఫరా చేయించాలని, వంగిపోయిన విద్యుత్ స్తంభాలను నిర్మించాలని, ఖానాజీ గూడ పెట్రోల్ బంక్ అంబేద్కర్ విగ్రహం వద్ద గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను మార్చాలని, కానాజిగూడ నుండి టెలికం కాలనీ కమాన్ మార్గంలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా ఖానాజిగూడ స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలను ఓర్పుతో విన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో వెంటనే మాట్లాడి సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు మౌలిక వసతులు అందించడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆది గురు రేణుక ఆచార్యుల జయంతి

**ప్రపంచానికి వీరశైవ మతాన్ని అందించిన జగద్గురు**

**ఆయన చూపిన మార్గం అందరికీ ఆచరణీయం**



**సంగారెడ్డి బ్యూరో, మార్చి1, (నినాదం):** సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్, లింగ బలిజ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి శ్రీ హరి హర శివ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో ఆదివారం ఆది గురు జగద్గురు శ్రీ రేణుక ఆచార్యుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ శ్రీ రేణుక ఆచార్యులు కొలనుపాకలోని లింగోద్భవంలో జన్మించి మానవ జన్మ ఉద్ధరణకు లింగాయత్ ఉద్ధరించడానికి కంకణ భద్ధుడై దేశ పర్యటన గావించుచు సిద్ధాంత శికామణిని ఆగస్టు మహామునికి బోధించి, మానవ జనోదరణకు పాటిపడిన మహానుభావుడన్నారు. ఆగస్త్యా మహాముని రచించిన సిద్ధాంత శికామణిలో ఈ విషయాన్ని రచయితనే తెలిపియున్నారణి గుర్తు చేశారు . అంతేకాకుండా 18 మఠాలను స్థాపించి కుల మత వర్ణభేదం లేకుండా అందరికీ సమన్యాయం చూపిన మార్గదర్శకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పట్లోళ్ల శివకుమార్, గౌరవ సలహాదారు మల్లికార్జున్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఎం. అశోక్ బాబు, మహిళా సంఘం అధ్యక్షురాలు కె.విరమణి, ఉపాధ్యక్షులు ఎం సంగన్న, గౌరీశ్వర్, జి వీరన్న , హనుమప్ప, యాదప్ప, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలన్నీ సొంత భవనాల్లోనే..

**• ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



రాజేంద్రనగర్, నార్సింగి-గండిపేట్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల ప్రారంభం

**రాజేంద్రనగర్, మార్చి 1 (నినాదం):** ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ అద్దె భవనాల్లో కాకుండా, ప్రభుత్వానికి చెందిన సొంత భవనాల్లోనే నిర్వహించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన రాజేంద్రనగర్, నార్సింగి-గండిపేట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నూతన ప్రభుత్వ ప్రాంగణాల్లో రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. రాజేంద్రనగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయం: ఇకపై స్థానిక మహిళా సమైక్య భవనం నుండి సేవలందించనుంది. నార్సింగి - గండిపేట్ రిజిస్ట్రేషన్ కార్యాలయం: బండ్లగూడ జాగీర్, హిమాయత్ సాగర్‌లోని పాత మున్సిపల్ కార్పొరేషన్ భవనంలోకి మార్చబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, అద్దె భవనాల్లో ఇరుకుగా ఉన్న కార్యాలయాలను విశాలమైన ప్రభుత్వ భవనాల్లోకి మార్చడం ద్వారా ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా అందుతాయని తెలిపారు. "ప్రభుత్వ ధనాన్ని ఆదా చేయడంతో పాటు, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే మా ప్రాధాన్యత. అన్ని వసతులతో కూడిన ఈ భవనాలు ప్రజలకు మరింత చేరువగా ఉంటాయి," అని ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ భవనాల కోసం ప్రభుత్వం చెల్లిస్తున్న భారీ అద్దె భారం తప్పుతుంది. కార్యాలయానికి వచ్చే ప్రజల కోసం ప్రత్యేక వెయిటింగ్ హాల్స్, పార్కింగ్ వంటి సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, నార్సింగి సబ్ రిజిస్టర్ ఆంజనేయులు, రాజేంద్రనగర్ సబ్ రిజిస్టర్ అరవింద్, నాయకులు గండిపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ యాదవ్, గోకరి సురేష్, పరమేష్, శివ, కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# విఎస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో బస్తీబాట



**కాప్రా, మార్చి 1 (నినాదం) :** నాచారం సర్కిల్ నాచారం డివిజన్ బాబా నగర్ లో టిపిసిసి లేబర్ సెల్ ఉపాధ్యక్షులు వి.ఎస్. ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటూ ప్రతి ఇంటి తలుపు తట్టి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వారికి ఓటర్ నమోదు, వృద్ధాప్య పెన్షన్, విధవ పెన్షన్ మరియు రేషన్ కార్డు దరఖాస్తు ఫారమ్‌లు అందజేశారు. శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ యాదవ్, సునీల్ రెడ్డి, ఫిరోజ్, రేవంత్, నరసింగ్ రావు, అజీమ్, శ్రీనివాస్ రెడ్డి, నరేష్, రామారావు, ప్రవీణ్, కృపాకర్, మునియప్ప, నర్సింగ్, రవి, రాజేష్, రాకేష్, అన్వేష్, అనీష్, అష్రఫ్, ఉమ, రేణుక, విజయమ్మ, లక్ష్మి, స్వాతి, ప్రియా, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి



**పాలేరు, మార్చి 01( నినాదం):** కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ను ప్రజలల్లో కి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సూచించారు. ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంగా ఆదివారం నేలకొండపల్లి మండల బీజేపీ నాయకులు ఆయన కలిశారు. ఘనంగా సన్మానించారు. సభ్యత్వ నమోదు లో నేలకొండపల్లి మండలం ముందుండటంతో మండల కమిటి ని ప్రత్యేకంగా అభినందించారు. పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు. కేంద్ర పథకాల పై ప్రతీ ఇంటికి వెళ్లి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, నాయకులు భువనాసి దుర్గారావు, దుర్గారావు, మల్లేబోయిన గోవిందరావు,కందరబోయిన గోపి, మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ, మూడు రమేష్, తొగాటి నాగచారీ, తంగెళ్ల సతీష్, అల్లు కృష్ణారావు తేజవత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంతలో ఐదు తులాల బంగారు నగల చోరీ

**రూ.8లక్షల విలువ గల నగలు అపహరణ**

**కొల్చారం, మార్చ్ 1( నినాదం):** మాంబోజీ పల్లి సంతలో 5తులాల బంగారు ఆభరణాలు చోరి అయిన సంఘటన శనివారం సాయంత్రం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన కొల్చారంకు చెందిన చింతలగారి శ్రావణి ప్రవీణ్ భార్య భర్తలు మెదక్ వెళ్లి తిరిగి ప్రయాణం లో సంతలో కూరగాయలు తీసుకోవడానికి వెళ్ళారు. తమ వద్ద ఉన్న హాండ్ బ్యాగులో ఉన్న రూ.8లక్షల విలువ గల 5తులాల బంగారు నగలు నెక్లెస్ 2.5, నల్లపూసలు 2తులలు,మాటిలు,చెవి కమ్మలు అర తులం చోరి జరిగాయి . బాధితులు కొద్దిసేపటి కి హ్యాండ్ బ్యాగ్ చూడగా కనిపించకుండా పోవడంతో కంగుతిన్న బాధితులు మెదక్ లో రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై లింగం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువతి మృతి



**అల్వాల్, మార్చ్1( నినాదం):** అల్వాల్ నివాసి జయదేవ్ కూతురు గౌతమి(18) రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి కోమాలోకి వెళ్ళింది. అప్పటినుండి చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం చని పోయింది. ఆదివారం అంత్రక్రియలు అల్వాల్ లోని స్మశాన వాటికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు ,తోటి జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి పర్యటనలో బహిర్గతమైన విభేదాలు

## పలువురు కీలకనేతలు దూరం

### చర్లలో చర్చనీయాంశమైన అధికార పార్టీ రాజకీయం

### మంత్రి పర్యటనపై ప్రజల పెదవివిరుపు

**ఏజెన్సీ ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం (నినాదం):** ఏజెన్సీ ప్రాంతంలో వాయిదా పడుతూ వచ్చిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన ఎట్టకేలకు ఆదివారం జరిగింది. ములుగు జిల్లా పర్యటన ముగించుకొని కొంచెం ఆలస్యంగా మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మంత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలానికి విచ్చేశారు. మంత్రి పొంగులేటి పర్యటనని తెలియజేస్తూ ప్లెక్సీలు పెట్టిన ఆ వర్గం నేతలు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. అయితే చర్లకి చెందిన పలువురు కీలక నేతలు మంత్రి పర్యటనలో కనిపించక పోవడంతో అధికార కాంగ్రెస్ పార్టీలో నాయకుల నడుమ విభేదాలు బహిర్గతమైనట్లు స్థానిక రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడ్డారు. చర్ల మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో అప్పటి సొసైటీ చైర్మన్ పరుచూరి రవికుమార్, సీనియర్ నాయకులు జవ్వాది రవికుమార్, దేవభక్తుని రామకృష్ణ, ఆనాటి మాజీ సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు ఒక గ్రూపుగా, మంత్రి పొంగులేటి అనుచరుడు చీమలమర్రి మురళీకృష్ణ, సీనియర్ నాయకుడు పోలిన లంకరాజు తదితరులు మరో గ్రూపుగా అభ్యర్థులను నిలబెట్టారు. ఈ రెండు గ్రూపులు తమ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించడం కోసం నువ్వా నేనా అన్నట్లుగా తలపడ్డారు. ఆ ఎన్నికల్లో రవికుమార్ టీమ్ విజయం సాధించగా మురళీకృష్ణ బలపర్చిన అభ్యర్థి ఓడిపోయారు. ఆ సందర్భంగా చర్ల మండల కాంగ్రెస్‌లో బహిర్గతమైన విభేదాలు ఇంకా సమసిపోనట్లుగా స్పష్టమౌతోంది. ఆ విభేదాల ఎఫెక్టు ఇసుక ర్యాంపులపై పడి కొన్ని ర్యాంపులు ఆగిపోయినట్లుగా చర్లలో ప్రచారం జరుగుతోంది.


కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన సర్పంచ్‌ల సన్మాన సభలో ప్రసంగిస్తున్న మంత్రి

ర్యాంపులు ఆగిపోవడాన్ని, చేతులు మారడాన్ని గిరిజనులు జీర్ణించుకోలేక పోతున్నారు. చర్లలో అధికార పార్టీ రాజకీయం అంతా ఇసుక ర్యాంపుల చుట్టే తిరుగుతోందని, నాయకులకు ఇసుక ఆలోచన తప్ప మరో ఆలోచనలేదని జనం బహిరంగంగా విమర్శిస్తున్నారు.

ఆదాయం లేదని చెబుతున్న లీడర్లు అంతగా ర్యాంపుల కోసం ఎందుకు పోటీపడుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పరిషత్ ఎన్నికలు జరిగితే అధికార పార్టీ నేతల సంపాదన గొడవలను అస్త్రాలుగా వాడి ఎన్నికల్లో లాభపడాలని ప్రతిపక్ష బిఆర్ఎస్ కాసుకొని చూస్తోంది. చర్ల సర్పంచ్‌ని గెలిపించిన నాయకులు ఎవరూ మంత్రి పొంగులేటి పర్యటనలో కనిపించలేదు. వీరు గైర్హాజర్ కావడం వెనుక ఆంతర్యం ఏమిటనేది చర్లలో చర్చనీయాంశమైంది. మండల కాంగ్రెస్ పార్టీ నుంచి వీరికి ఆహ్వానంలేదా లేక సమాచారం ఇచ్చినా నాయకులే గ్రూపు గొడవల మూలంగా తమకు తగినంత ప్రాధాన్యత ఉండదని రాలేదా అనేది తెలియాల్సి ఉంది. ఎందుకంటే మంత్రి పర్యటన గురించి చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల విజయ భాస్కర్‌రెడ్డి వాట్సప్ గ్రూపుల్లో పోస్టులు పెట్టి వదిలేశారని, ఫోన్ చేసి ఎవరికీ సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. కనీసం మీడియా వారికి కూడా ఆయన ఫోన్లు చేసి చెప్పలేదని పలువురు పాత్రికేయులు అలక వహించారు.

**మంత్రి పర్యటనపై పెదవి విరుపు**

రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనపై భద్రాద్రి ఏజెన్సీ ప్రజలు పెదవి విరిచారు. మంత్రి ఏజెన్సీకి వరాల జల్లు కురిపిస్తారని అందరు ఆశించారు. కానీ ఎలాంటి హామీలు లేదా ప్రకటనలు చేయకుండానే ఇలా వచ్చారు. అలా వెళ్ళారు అన్నట్లుగా సాగిందని ప్రజలు చర్చించుకున్నారు. ఇసుక ర్యాంపుల లారీల మూలంగా చర్ల నుంచి భద్రాచలం వెళ్ళే ఒకే ఒక్క రహదారి గుంతలు పడి అధ్వానంగా తయారైంది. ఈ రహదారిలో ప్రయాణం నరకాన్ని తలపిస్తోందని ప్రయాణీకులు చెబుతారు. ఈ రహదారికి నిధుల మంజూరు గురించి మంత్రి ప్రకటన చేస్తారని చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాల ప్రజలు ఎంతో ఆశపడ్డారు. కానీ వారికి నిరాశ ఎదురైంది. ఎందుకంటే మంత్రి తన ప్రసంగంలో ఎక్కడా ఈ రోడ్డు ప్రస్తావనే తేలేదు. సహజంగా మంత్రుల పర్యటన సందర్భంగా వారి అనుచరులు లేదా అధికార పార్టీ నాయకులు ఆ ప్రాంతంలో ప్రజల సమస్యలు, పబ్లిక్ డిమాండ్స్‌ని బ్రీఫ్‌గా మంత్రి దృష్టికి ముందే తీసుకెళతారు. మరీ కొందరు ముందురోజు ప్రెస్‌మీట్ పెట్టి లేదా ప్రెస్‌నోట్ రిలీజ్ చేస్తారు. అప్పుడు మంత్రులు వాటిపై తమ పర్యటనలో మాట్లాడుతారు.

అయితేవాట్సప్ వచ్చాక మీడియా ద్వారా ప్రజలకు ముందస్తు అవగాహన లేదా సమాచారం ఇచ్చే సంప్రదాయం కనుమరుగై పోయింది. నాయకులు తమ సొంత వ్యాపకాల్లో బిజీ అయిపోయారు. మరికొందరికి ప్రజాసమస్యలపైనే అవగాహన లేకుండా పోయింది. సీనియర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి భద్రాచలం ఏజెన్సీ ప్రాంత సమస్యలపై పూర్తి అవగాహన ఉండటంతో ఏ నాయకుడు ముందుగా చెప్పకపోయినా ఆయన వాటి స్థితిగతుల గురించి చెబుతారు. కానీ మంత్రి పొంగులేటి ఈ ప్రాంతానికి కొత్త. కనుక ఇక్కడి సమస్యలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులదే. అయితే ఆ విషయంలో ఆయన వర్గం నాయకులు పూర్తిగా విఫలమైనారనే విమర్శలు ప్రజల్లో వినిపించాయి. నాయకులు స్వాగత ఏర్పాట్ల ప్లెక్సీల మీద చూపిన శ్రద్ధ జనం సమస్యలపైగానీ, ఈ ప్రాంత అభివృద్ధికి మంత్రితో స్పష్టమైన హామీలు ఇప్పించుకోవడంపైగానీ చూపించలేదని ప్రజలు చెప్పుకోవడం గమనార్హం. అయితే అధికార పార్టీలో సమన్వయ లోపమే ఈ వైఫల్యానికి కారణమనే విమర్శలు వినిపించాయి.

# ఏకగ్రీవ పంచాయతీలకు రూ.10 లక్షల ప్రోత్సాహక నిధుల విడుదల

### నేను మాట నిలబెట్టుకున్నా.. కాంగ్రెస్‌ను నిలదీయండి

### హామీలిచ్చి మోసం చేయడంలో కేసీఆర్‌ను మించిపోయిన రేవంత్ రెడ్డి

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్, మార్చి 1(నినాదం):** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన హామీని నిలబెట్టుకున్నారు. గత పంచాయతీ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌లకు రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులు అందజేస్తానని ఇచ్చిన మాట ప్రకారం, గన్నేరువరం మండలంలోని పీచుపల్లి గ్రామ పంచాయతీకి, కోహెడ మండలంలోని విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీకి తన ఎంపీ స్థానికాభివృద్ధి నిధుల నుంచి రూ.10 లక్షల చొప్పున మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలను సందర్శించిన కేంద్ర మంత్రి, గ్రామస్థుల సమక్షంలో నిధుల మంజూరు పత్రాలను సర్పంచ్‌లకు అందజేశారు. గ్రామాల అభివృద్ధికి కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకువస్తానని, గ్రామాల పురోగతే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని ఆయన పేర్కొన్నారు.



విమర్శలను పట్టించుకోకుండా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నగదు అందజేస్తామని ప్రకటించిందని, ఆ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా 1,203 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయని ఆయన తెలిపారు. అయితే ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీల అమలులో విఫలమయ్యారని, గతంలో కే . చంద్రశేఖర్ రావు ప్రభుత్వం కూడా ఇలాంటి హామీలు ఇచ్చి అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. రెండు పార్టీలూ ఏకగ్రీవ పంచాయతీలకు ప్రకటించిన ప్రోత్సాహకాలను ఇవ్వలేదని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించడం లేదని, కేంద్రం ఇప్పటికే దశలవారీగా భారీగా నిధులు మంజూరు చేసిందని తెలిపారు. గ్రామ స్వరాజ్యం, గాంధీ ఆశయాల గురించి మాట్లాడే ముందు గ్రామాల అభివృద్ధిపై చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేధోమిత్ర గణిత పరీక్షలో నవీన ఆదర్శ విద్యార్థుల ప్రతిభ



**కొడంగల్, మార్చి 01(నినాదం):** తెలంగాణ రాష్ట్ర స్థాయి మేదో మిత్ర గణిత పరీక్షలో కొడంగల్ కు చెందిన నవీన ఆదర్శ స్కూల్ విద్యార్థులు పవన్ కుమార్, రాష్ట్రస్థాయి లో నాలుగో ర్యాంకు, బి రోహిత్ కుమార్ ఐదో ర్యాంకు, సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ తెలిపారు. జిల్లా స్థాయి లో ఆదిత్య చారి ఐదో ర్యాంకు, దివ్యశ్రీ మూడో ర్యాంకు ,నాలుగో ర్యాంకు, హారిక నాలుగో ర్యాంకు, సాధించినట్లు ఆయన అన్నారు. వీరందరికీ హైదరాబాదులోని కేశవ్ మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజ్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆడిటోరియంలో పట్నా హై కోర్ట్ మాజీ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి, కేశవ మెమోరియల్ ఇన్స్టిట్యూషన్ డైరెక్టర్ మరియు ఫౌండర్ నితిన్ సహస్ర, మేధో మిత్ర ఆర్గనైజేషన్ డైరెక్టర్లు చేతుల మీదుగా మెమొంటోస్, మెడల్స్, సర్టిఫికెట్లు, నగదు బహుమతి వెయ్యి రూపాయలు అందజేసి, అభినందించారని ఆయన పేర్కొన్నారు. అలాగే నవీన ఆదర్శ హైస్కూల్ ప్రిన్సిపాల్ డివి.నరేష్ రాజుకు సెంటర్ ఆఫ్ ఎక్సలెంట్ అవార్డు అందుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంతోష విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శారదా పీఠం భూములపై అపోహలు వద్దు

### మంత్రి శ్రీధర్ బాబు



**రాజేంద్రనగర్, మార్చి 01 (నినాదం):** రంగారెడ్డి జిల్లా కోకాపేటలోని శారదా పీఠం భూముల విషయంలో నెలకొన్న వివాదానికి ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. ఈ అంశంపై తప్పుడు సమాచారాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సదరు భూములను తిరిగి పీఠానికే అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం పీఠాన్ని సందర్శించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాల ను విశ్వాసాలను సమానంగా గౌరవిస్తుంది. కోకాపేట శారదా పీఠం భూములు 100 శాతం వారివే. ఇందులో ఎటువంటి అపోహలకు తావులేదు. గతంలో వచ్చిన కొన్ని తప్పుడు నివేదికల వల్ల సమస్య తలెత్తినా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తవాలను పరిశీలించి సమస్యను పరిష్కరించారు" అని మంత్రి స్పష్టం చేశారు.

**ప్రతిపక్షాల తీరుపై విమర్శలు**

దేవాలయాల వద్ద రాజకీయాలు చేయడం తగదని మంత్రి శ్రీధర్ బాబు హితవు పలికారు. సమస్యలు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించే దిశగా ఆలోచించాలి తప్ప, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అనవసర రాజకీయం చేయడం సబబు కాదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి విషయాన్ని లోతుగా పరిశీలించి, ధర్మబద్ధంగా వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు. హైడ్రా మరియు మూసీ ప్రక్షాళనపై.. హైడ్రా, మూసీ పరివాహక ప్రాంతాల విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రి ఖండించారు. ప్రజలకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోదు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వారికి అనుకూలంగానే అడుగులు వేస్తాం. ఇది 'బుల్డోజర్ ప్రభుత్వం' కాదు, ప్రజల పక్షాన నిలబడే ప్రభుత్వమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

NINADAM CINEMA

# పెళ్లి తర్వాత తొలిసారిగా...

### జూబ్లీహిల్స్ వెంకన్న సన్నిధిలో ప్రత్యేకపూజలు

ఉదయ్‌పూర్‌లో అంగరంగ వైభవంగా వివాహం చేసుకున్న టాలీవుడ్ క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ -రష్మిక మందన్న పెళ్లి తర్వాత మొదటిసారిగా హైదరాబాద్‌లో దర్శనమిచ్చారు. ఆదివారం ఉదయం ఈ కొత్త జంట జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి (టీటీడీ) ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ నూతన జీవితం సుఖసంతోషాలతో సాగాలని కోరుకుంటూ స్వామివారిని దర్శించుకున్న ఈ వేడుకలో విజయ్ దేవరకొండ సంప్రదాయబద్ధమైన కుర్తాలో కనిపించగా, రష్మిక పట్టుచీరలో మెరిసిపోయారు. వీరితో పాటు విజయ్ సోదరుడు ఆనంద్ దేవరకొండ కూడా స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఈ జంటకు వేదాశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. తమ వివాహ సందర్భాన్ని పురస్కరించుకుని అభిమానులకు మిఠాయిలు పంచుతామని గతంలోనే ప్రకటించిన ఈ జంట, దర్శనం ముగిసిన తర్వాత ఆలయ ప్రాంగణంలోని భక్తులకు, అభిమానులకు స్వయంగా మిఠాయిలు పంపిణీ చేశారు. విజయ్-రష్మికలు ఆలయానికి వస్తున్నారన్న సమాచారంతో పెద్ద ఎత్తున అభిమానులు అక్కడికి చేరుకోగా, "విరోష్" జంట



చిరునవ్వుతో అందరికీ అభివాదం చేస్తూ సందడి చేశారు. కాగా, మార్చి 4న హైదరాబాద్‌లో సినీ, రాజకీయ ప్రముఖుల సమక్షంలో ఈ జంట గ్రాండ్ రిసెప్షన్ నిర్వహించనున్నారు, దీనికి సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి.



# విజయ్ వ్యక్తిగత జీవితంలో కలకలం..

### నిన్న భార్య, నేడు కుమారుడు..!



తమిళ సినీ పరిశ్రమలో ఇళయ దళపతిగా అపారమైన ప్రజాదరణ సంపాదించిన విజయ్‌కు తమిళనాట ఏ స్థాయిలో క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రజినీకాంత్ తర్వాత కోలీవుడ్‌లో అదే స్థాయి స్టార్డమ్‌ను అందుకున్న హీరోగా విజయ్ గుర్తింపు పొందారు. అయితే అటువంటి స్టార్‌డమ్‌ను పక్కనబెట్టి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తర్వాత ఆయన జీవితంలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. సినీ రంగంలో అగ్రస్థానంలో ఉన్న సమయంలోనే రాజకీయాల్లోకి రావడం విజయ్ తీసుకున్న పెద్ద నిర్ణయం. ఈ నిర్ణయం తర్వాత ఆయనపై రాజకీయ ప్రత్యర్థుల నుంచి విమర్శలు, వ్యక్తిగత దాడులు కూడా ప్రారంభమయ్యాయి. అయితే అభిమానులు మాత్రం ఆయన నిర్ణయానికి మద్దతుగా నిలిచారు. ఇప్పటికే విజయ్ రాజకీయాల్లో బిజీగా ఉంటుండగా, ఆయన వ్యక్తిగత జీవితంపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. ముఖ్యంగా ఆయన భార్య సంగీత సొర్నలింగం విడాకులు కోరుతూ పిటిషన్ వేయడం సంచలనంగా మారింది. ఈ వార్తతో కోలీవుడ్‌తో పాటు అభిమాన వర్గాల్లో చర్చలు మొదలయ్యాయి. అయితే ఈ అంశంపై అధికారికంగా కుటుంబ సభ్యుల నుంచి స్పష్టత రాలేదు. ఇక తాజా టాక్ ఏంటంటే.. విజయ్ కుమారుడు జేసన్ సంజయ్ సోషల్ మీడియాలో తన తండ్రిని అన్‌ఫాలో చేశాడన్న వార్త వైరల్ అవుతోంది. ఇటీవల దర్శకుడిగా తన కెరీర్‌ను ప్రారంభించిన జేసన్ సంజయ్‌కు విజయ్ పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన విషయం తెలిసిందే. అలాంటి సమయంలో తండ్రినే అన్‌ఫాలో చేయడం కుటుంబంలో అంతర్గత విభేదాలపై అనుమానాలకు తావిస్తోంది. అయితే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వార్తల్లో ఎంతవరకు నిజం ఉందో అధికారిక సమాచారం లేదు. కానీ నెటిజన్లు మాత్రం ఈ అంశాన్ని విస్తృతంగా చర్చిస్తున్నారు. విజయ్ కుటుంబంలో ప్రస్తుతం ఎలాంటి పరిస్థితులు నెలకొన్నాయో అనేది స్పష్టంగా తెలియకపోయినా, వరుసగా వస్తున్న వార్తలు అభిమానులని ఆందోళనకు గురిచేస్తున్నాయి. రాజకీయ ఒత్తిళ్లు, వ్యక్తిగత జీవితంలో మార్పులతో విజయ్ ఇబ్బందులకి గురవుతాడా అనేది చూడాలి. ప్రస్తుతం అయితే విజయ్ తన రాజకీయ కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్నారు. మరోవైపు జేసన్ సంజయ్ కూడా దర్శకుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించడానికి సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో కుటుంబ విషయాలపై స్పష్టత ఎప్పుడు వస్తుందో చూడాలి.

# ధనుష్ 'కారా' రిలీజ్ డేట్ ఫిక్స్..

### సమ్మర్ బరిలో దిగుతున్న కరసామి!

తమిళ స్టార్ నటుడు ధనుష్, 'పోర్ తోజిల్' ఫేమ్ విఘ్నేష్ రాజా కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'కారా' విడుదల తేదీ ఎట్టకేలకు ఖరారైంది. భారీ యాక్షన్ ఎంటర్టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 30, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. వేల్స్ యూనివర్సిటీలో జరిగిన 'వేల్స్ నక్షత్ర 2026' వేడుకల్లో నిర్మాత ఐషారి కె. గణేష్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధనుష్‌తో 'వడ చెన్నై 2' చేయడం తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని, ప్రస్తుతానికి 'కారా' సినిమాను ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సినిమాలో ధనుష్ 'కరసామి' అనే పత్తి రైతు పాత్రలో కనిపించబోతున్నాడు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్‌లో ధనుష్ లుక్ చాలా ఇంటెన్సివ్‌గా ఉండబోతోంది. మలయాళ బ్యూటీ మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుండగా.. జయరామ్, కె.ఎస్. రవికుమార్, సూరజ్ వెంజారమూడు, కరుణాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత జి.వి. ప్రకాష్ కుమార్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండగా, తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపడుతున్నారు. గతంలో 'పోర్ తోజిల్' వంటి సూపర్ హిట్ థ్రిల్లర్‌ను అందించిన విఘ్నేష్ రాజా -- ఆల్ఫ్రెడ్ ప్రకాష్ ద్వయం ఈ చిత్రానికి కథను అందించారు.



# 150 కేజీల డెడ్‌లిఫ్ట్‌తో షాక్ ఇచ్చిన సమంత..

దక్షిణాది స్టార్ హీరోయిన్ సమంత మరోసారి తన పట్టుదలతో అభిమానులను ఆశ్చర్యపరిచింది. తాజాగా జిమ్‌లో చేసిన వర్కవుట్ వీడియోలో ఏకంగా 150 కేజీల బరువును ఎత్తి ఫిట్‌నెస్‌పై తన నిబద్ధతను చాటుకుంది. మయోసైటిస్ వంటి ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన్నప్పటికీ, తన శారీరక సామర్థ్యాన్ని మరింత పెంచుకుంటూ ముందుకు సాగుతున్న సమంతను చూసి అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. డెడ్‌లిఫ్ట్, లెగ్ ప్రెస్ వంటి వ్యాయామాలతో తన థై, కోర్ బలాన్ని పెంపొందించుకుంటున్న సమంత స్టాటిస్టిక్స్ కూడా ఆశ్చర్యపరుస్తున్నాయి. కేవలం థై స్ట్రెంగ్త్ ఆధారంగా 150 కేజీల బరువును సునాయాసంగా లిఫ్ట్ చేయడం సాధారణ విషయం కాదు. ఫిట్‌నెస్ విషయంలో ఆమె చూపిస్తున్న క్రమశిక్షణకు "ఫిట్‌నెస్ ఫ్రీక్" అనే బిరుదు సరైనదేనని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియో



సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఫిట్‌నెస్ వీడియోతో పాటు సమంత తన 16 ఏళ్ల సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో భావోద్వేగ పోస్ట్ షేర్ చేసింది. ఆమె కథానాయికగా పరిచయమైన ఏ మాయ చేశావే చిత్రం 2010 ఫిబ్రవరి 26న విడుదలైంది. ఆ రోజుతో ప్రారంభమైన ప్రయాణం నేటికి పదహారేళ్లు పూర్తి చేసుకుంది. 'జెస్సీ'గా ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిన ఆమె, ఇప్పుడు పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగింది.

# ట్రెండింగ్‌లో త్రిష పేరు

దాదాపు 20 సంవత్సరాలుగా సినీరంగంలో చక్రం తిప్పుతుంది హీరోయిన్ త్రిష. తక్కువ సమయంలోనే అత్యధిక ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఇప్పటికీ ఏమాత్రం వెనక్కు తగ్గకుండా వరుస సినిమాలతో దూసుకుపోతుంది. అయితే గత నాలుగు రోజులుగా త్రిష పేరు సోషల్ మీడియాలో మారుమోగుతుంది. దీంతో ఆమె లైఫ్ స్టైల్, ఆస్తుల గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ ఆసక్తి చూపిస్తున్నారు. సౌత్ ఇండస్ట్రీలో త్రిష గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దాదాపు 2 దశాబ్దాలుగా సినీరంగంలో చక్రం తిప్పుతుంది. ఇప్పుడు చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది. ఈ క్రమంలో తాజాగా ఆమె పేరు సోషల్ మీడియాలో మారుమోగుతుంది. అందుకు కారణం విజయ్, సంగీత విడాకులు తీసుకోవడమే. సౌత్ ఇండస్ట్రీలో త్రిష గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దాదాపు 2 దశాబ్దాలుగా సినీరంగంలో చక్రం తిప్పుతుంది. ఇప్పుడు చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది. ఈ క్రమంలో తాజాగా ఆమె పేరు సోషల్ మీడియాలో మారుమోగుతుంది. ప్రస్తుతం త్రిష ఒక్కో సినిమాకు రూ.3 కోట్లకు పైగా తీసుకుంటుందట. అలాగే విజయ్ జోడిగా నటించిన లియో చిత్రానికి రూ.5 కోట్లు తీసుకుందని సమాచారం. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో వరుస హిట్స్ అందుకుంది. ఇప్పటికీ నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలతో మెప్పిస్తుంది. నివేదికల ప్రకారం త్రిష ఆస్తులు రూ.130 కోట్ల వరకు ఉందని టాక్. ఆమెకు హైదరాబాద్, చెన్నై ప్రాంతాల్లో సొంతంగా ఇల్లు ఉన్నాయి. అలాగే ఆమె వద్ద ప్రీమియం కార్ కలెక్షన్ ఉంది. వాటి ధర రూ.63 లక్షల నుంచి రూ.80 లక్షల వరకు ఉంటుందని సమాచారం. నివేదికల ప్రకారం త్రిష ఆస్తులు రూ.130 కోట్ల వరకు ఉందని టాక్. ఆమెకు హైదరాబాద్, చెన్నై ప్రాంతాల్లో సొంతంగా ఇల్లు ఉన్నాయి. అలాగే ఆమె వద్ద ప్రీమియం కార్ కలెక్షన్ ఉంది. వాటి ధర రూ.63 లక్షల నుంచి రూ.80 లక్షల వరకు ఉంటుందని సమాచారం.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787